# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

మంగళవారం | 31 | అక్టోబర్ | 2023 | పేజీలు : 13


## ఏజెన్సీలో ఎన్నికల ప్రచారం.. భయం భయం

- నియోజకవర్గంలో మావోయిస్టు ప్రభావిత మండలాలు
- వారంలో ముగ్గురు మిలిటెంట్లు, ముగ్గురు కొరియర్లను అరెస్ట్ చేసిన పోలీసులు
- భారీగా పేలుడు సామాగ్రి స్వాధీనం
- ఎన్నికలు బహిష్కరించాలని పిలుపునిచ్చిన మావోయిస్టులు



వివరాలు 5లో..

# గెలుపే లక్ష్యంగా...



- ఇల్లందు, కల్లూరులో బిఆర్ఎస్ సభలు
- రేపు రానున్న కేసీఆర్
- జన సమీకరణ పనిలో నేతల నిమగ్నం
- నాలుగో సారీ సత్తుపల్లి సండ్రదేనా...
- ఇప్పటికే ప్రచారం ముమ్మరం
- ఇంటింటికీ బిఆర్ఎస్ మ్యానిఫెస్టో





**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో) :** ఉమ్మడి జిల్లాపై కేసీఆర్ ప్రధాన దృష్టి పెట్టారు. అందులో భాగంగానే ఐదు చోట్ల జరిగే సభల్లో పాల్గొననున్నారు. నవంబర్ 1న ఇల్లందు, సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో జరిగే సభలో కేసీఆర్ పాల్గొంటారు. మళ్లీ నవంబర్ 5న కొత్తగూడెం, ఖమ్మంలో జరిగే సభలో పాల్గొననున్నారు. ఇప్పటికే ఇల్లందు, కల్లూరులో సభా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇల్లందు ఇన్చార్జి వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్ఏ అభ్యర్థి హరిప్రియ దగ్గరండీ ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు రోజులుగా కల్లూరులో పర్యటిస్తూ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య సభా నిర్వహణ ఏర్పాట్లు చూస్తున్నారు. నాలుగో సారీ సత్తుపల్లిలో పాగా వేసేందుకు సండ్ర వ్యూహరచన చేస్తున్నారు. ఇప్పటికే ఐదు మండలాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఇల్లందులోనూ బిఆర్ఎస్ ప్రచారంలో ముందుంది.

సత్తుపల్లి సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్న సండ్ర వెంకటవీరయ్య బిఆర్ఎస్ అగ్ర నేతలను తన నియోజకవర్గానికి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. ఎన్నికల కోడ్ రాకముందు కేటిఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా దళితబంధు అమలుకు హామీ ఇచ్చారు. ఈ సారి ఎన్నికల సభకు కేసీఆర్ రానున్నారు. దళితబంధు అమలుపై కేసీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చే అవకాశముంది. మూడుసార్లు గెలుపొందిన సండ్ర నాలుగోసారీ విజయ దుంధుభి మోగించేందుకు విస్తృత పర్యటనలు చేస్తున్నారు. క్యాడర్‌లో పట్టుండడం, ప్రజలను అంటిపెట్టుకుని ఉండడం, నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో పార్టీ బలోపేతం కావడం సండ్రకు కలిసొచ్చే అంశాలు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ సహకారంతో గెలుపొందిన సండ్ర ఈ సారీ కాంగ్రెస్‌పైనే ప్రధాన పోటీ పడుతున్నారు. సంస్థాగతంగా కాంగ్రెస్‌కు ఓటు బ్యాంక్ ఉండడం, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ నియోజకవర్గం కావడంతో తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది. దీంతో సండ్ర పలు వ్యూహరచనలు చేస్తూ నియోజకవర్గంలో కలియ తిరుగుతున్నారు. ప్రతి గ్రామంలోనూ 2లో..

# అమ్ముడు పోయే సరుకొద్దు

### నికార్సయిన సరుకు చాలు..

### 42, 52వ డివిజన్ లలో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ..



**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో):** ఖమ్మం నగర ప్రజల కోసమే రాజకీయాల్లో ఉన్నానని అమ్ముడు పోయే సరుకు నాకు అవసరం లేదని... నాకు నికార్సయిన సరుకు మాత్రమే చాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం 42వ డివిజన్ నిజాంపేటలో మైనార్టీ నాయకులు శంషుద్దిన్, ముజాహిద్, నయిం, షబ్బీర్ మజీద్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో, 52వ డివిజన్ మైనార్టీ నాయకుడు ఫకృద్దిన్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధి కోసం నేను చేసిన కష్టం మీకు తెలుసని అన్నారు. మీ కష్టంలో కాంగ్రెస్ వాళ్లు ఏనాడైనా వచ్చారా..? మీరు ఆపదలో ఉన్నపుడు ఎవరైనా మిమ్మల్ని పలకరించారా.. నేను వచ్చిన. మీ ప్రతి కష్టంలో నేను ఉన్న. పెళ్లి అయినా.. చావు అయినా.. మరే ఇతర కార్యక్రమం అయిన నేను వచ్చిన.. నేను ఉన్న మీకు తోడుగా ..అమ్మలూ, అన్నలు చెప్పాలి మీరే.. కరోనా సమయంలో ఏమయ్యారు వీళ్ళంతా.. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల ఏమైండు.. ఆ నాడు రాలేదేం.. ఇప్పుడు వచ్చి ప్రజల మీద ప్రేమ కురిపిస్తున్నాడు.. మున్నేరు వరద సమయంలో కంటికైనా కనిపించాడా. ప్రాణ భయంతో హైద్రాబాద్ లో ఏసీ గదుల్లో భద్రంగా దాక్కున్నారు.. ఇప్పుడు అతన్ని గెలిపిస్తే మళ్ళీ ఇక్కడ ఉండదు.. రాత్రి అయితే హైద్రాబాద్ కానీ, సత్తుపల్లి కానీ వెళ్ళిపోతాడు. కాబట్టి ప్రజలారా ఆలోచన చేయండి.. మీ కోసం నిలబడిన వ్యక్తిని ఎన్నుకోండి..ఎంత అభివృద్ధి చేసినా 2లో..

# నాయకుడెలా ఉంటే.... కార్యకర్తలలా ఉంటారు...

- ఆయన ఎకరాల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ
- శిష్యులు గజాల్లో సామాన్యుల ప్లాట్లు కబ్జా
- ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో):** నాయకుడెలా ఉంటే కార్యకర్తలు కూడా అలానే ఉంటారని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 14 వ డివిజన్ గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని ప్రసంగించారు. యధా రాజా తథా ప్రజా అన్నట్లు నాయకుడు ఎలా వుంటే కార్యకర్తలు వుంటారు...అయన ఎకరాల్లో గవర్నమెంట్ స్థలాలు అక్రమిస్తే అయన శిష్యులు గజాల్లో సామాన్యుల ప్లాట్లు ఆక్రమించి కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారు. వీళ్ళ ఆగడాలకు గొల్లగూడెం స్మశానం కూడా మిగలలేదన్నారు. ఒక బందిపోటు ముఠాను తయారు చేసి సిటీ మీదకు వదిలాడు, అంతర్గత సీసి రోడ్ల నుండి హైవేలదాక అయన కంపెనీ చేయడం గమనార్హన్నారు. నేను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే ఆ కాంట్రాక్టర్లను బెదిరించి కంపెనీ వర్క్ లాక్కోవడం దురదృష్టకరమన్నారు. జనం కష్టంతో గెలిచిన కార్పొరేటర్లు ఈ రోజు కబ్జాలకు 2లో..

# బచ్చోడు.. కదిలొచ్చే చూడు

**– గడపగడపకు కాంగ్రె అపూర్వ ఆదరణ**

**– పొంగులేటి శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రసాద్ రెడ్డి ప్రచారం**

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 30(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. బచ్చోడు గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.

**– ఉప్పొంగిన కూలీల అభిమానం**

వ్యవసాయ పనులు ముగించుకొని ట్రాక్టర్లో తిరిగి వస్తున్న మహిళా కూలీలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ని చూసి ..జై శీనన్న , జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. ప్రసాద్ రెడ్డి ఆ ట్రాక్టర్ లోకి ఎక్కి అందరినీ ఆత్మీయంగా పలకరించి మరింత ఉత్సాహం నింపారు.

**– ఇంటింటికీ వెళ్లి.. విన్నవించి**

కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ రాజ్యం తోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, కొప్పుల అశోక్, చావా శివ రామకృష్ణ



బచ్చోడు సర్పంచ్ రామ సహాయం హరిత రెడ్డి, హస్నాబాద్ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, మోరపాక నాగయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి, వనవాసం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రయివేట్ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

**మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, అక్టోబర్ 30(మనం న్యూస్):** సొంత ఆస్తులు పెంచుకోవడం తప్ప ఈ ప్రభుత్వానికి ఎలాంటి ప్రయారిటీస్ లేవని, ప్రైవేట్ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం కోట అప్పిరెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. పీజు రీ ఏంబర్స్ మెంట్ ను అటకెక్కించి ప్రైవేట్ విద్యా సంస్థల యామాన్యాల పొట్టగొడుతున్నారని, ఇలాంటి వ్యవస్థను మార్చక పోతే భవిష్యత్ తరాలు నష్ట పోయే పరిస్థితి దాపురించే ప్రమాదం వుందన్నారు. అలాగే మిగులు బడ్జెట్ లో వున్న రాష్ట్రాన్ని అయిదు లక్షల కోట్ల రూపాయలతో అప్పుల్లో నెట్టారని, ఈ పదేళ్ల కాలంలో కేసీఅర్ కుటుంబం ఈ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని అన్నారు. ఖమ్మలో ఒక ప్రజా ప్రతినిధి బెదిరింపు రాజకీయాలు చేస్తున్నాడని, ఇది సరైన పద్దతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యా సంస్థల అధిపతి ముద్వా శ్రీనివాస్ గారు,వీరారెడ్డి , కాటేపల్లి నవీన్ , ఐ.వి కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.



**గాయత్రి డిగ్రీ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో..**

స్థానిక గాయత్రి డిగ్రీ కాలేజీ యాజమాన్యం కందుల రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యా సంస్థల అధిపతి ముద్వా శ్రీనివాస్, వీరారెడ్డి , కాటేపల్లి నవీన్, ఐ.వి పాల్గొన్నారు.

**48వ డివిజన్‌లో...**

సోమవారం సాయంత్రం స్థానిక 48 వ డివిజన్లో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ సారథ్యంలో డివిజన్ బాధ్యులు తవిడబోయిన రవీందర్, బోజేడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగం అజయ్య, జహీర్, శ్రీనివాస్ నాయక్ తో సహా 300 మంది కార్యక్తలు మాజి మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు



సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి కృష్ణప్రసాద్, శాసనాల నాగేశ్వరరావు, మన్నే ఉపేందర్ తుమ్మల నాగేశ్వరరావుకి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య కార్పొరేటర్ కమర్తపు మురళి, సాధు రమేష్ రెడ్డి, యార్రం బాలగంగాధర్ తిలక్, మలీదు వెంకటేశ్వర్లు మరియు ముఖ్య నాయకులు బాణాల లక్ష్మన్,బీరేష్,తుపాకుల మధు, ఏమ్మ రామకృష్ణ, మేచిని రామకృష్ణ, ప్రసాద్, శ్రీనాథ్, శివరాం, సింగం ఉపేందర్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

**2వ డివిజన్‌లో...**

సోమవారం సాయంత్రం స్థానిక 2 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నుండి సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,2 వ డివిజన్ కార్పొరేటర్ సారథ్యంలో రాజేందర్, శివకుమార్, శంకర్, మురుగేష్, లక్ష్మి,రిజ్వాన్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి తుమ్మల గారు పార్టీ కండువాలు కప్పి సాధారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుొబ్బల సౌజన్య,3 వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్,హెచ్చు వెంకటేశ్వర్లు,గంగపుడి రామారావు,షేక్ యాసిన్,వేంపల్లి భద్రయ్య,హెచ్చు విలాస్,తప్పెట్ల రాంబాబు,షేక్ అక్బర్,పి.కృష్ణ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా...

(మొదటి పేజీ తరువాయి)

అందరితోనూ పరిచయాలున్న సండ్రకు ఈసారి కూడా తన సామాజిక వర్గం కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిని ఇంకా ఎంపిక చేయలేదు. దీంతో ప్రచారంలో ముందున్న సండ్ర పార్టీ మ్యానిఫెస్టోను ముందుకు తీసుకుపోతున్నారు. కల్లూరు, తల్లాడ, వేంసూరు మండలాల్లో బిఆర్ఎస్‌కు పట్టున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో తల్లాడ మండలంలో మెజారిటీ వచ్చింది. ఈ సారీ ఆ మెజారిటీని నిలుపుకునేందుకు సండ్ర తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగానే కేసీఆర్ సభ జరుగుతుండడం గమనార్హం. ఈ సభను విజయవంతం చేయడం కోసం ఇప్పటికే సండ్ర వరుస పర్యటనలు జరుపుతూ క్యాడర్‌కు, సీనియర్లకు సలహాలు, సూచనలు ఇస్తూ నిత్యం తిరుగుతున్నారు. కల్లూరు సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్నట్లు తెలుస్తోంది.

**ఇల్లందులోనూ మరోసారి పాగా వేసేందుకు యత్నం**

ఇల్లందులోనూ హరిప్రియ మరోసారి గెలుపొందేందుకు ప్రచారం ముమ్మరం చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎప్పటికప్పుడు నాయకులను సమన్వయం చేసుకుంటూ అసంతృప్తిని చల్లారుస్తూ పార్టీ ఉద్దేశ్యాన్ని జనంలోకి తీసుకెళ్తున్నారు. సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఎంఎల్ఏ హరిప్రియ ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ హాయంలోనే ఇల్లందు అభివృద్ధి చెందిందనే విషయాన్ని జనంలోకి తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగానే ఇల్లందులో సిఎం కేసీఆర్ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభకు భారీగానే జన సమీకరణ చేస్తున్నారు.

# నాయకుడెలా ఉంటే....

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడుతూ వందల కోట్ల రూపాయల సంపాదన ధ్యేయంగా పని చేస్తున్నారని, అలాంటి వారు కాంగ్రెస్ లోకి వస్తామని కబుర్లు పెడుతున్నా తాము తీసుకోవడం లేదన్నారు. ఈ కబ్జా కోరుల నుండి, అవినీతి పరుల బారినుండి ,కాపాడటం కోసమే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ నన్ను ఖమ్మంలో పోటీ చేయిస్తున్నారుని తెలిపారు. ఈ ఒక్క నెల రోజులు నా కోసం కష్ట పడితే జీవితాంతం మీ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు కమర్తపు మురళి, చావా నారాయణ రావు, రావూరి కరుణ, యండి ముస్తఫా, సాధు రమేష్ రెడ్డి, లకావత్ సైదులు నాయక్, 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి నాగేశ్వర రావు,తోట ప్రసాద్, షేక్ బడేసాబ్, బొందల రామారావు, షేక్ గోరేమియా, షేక్ అక్తర్,మదార్ సాహెబ్,షేక్ రియాజ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


# అమ్ముడు పోయే సరుకొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సమయంలో వచ్చి ఇక్కడ విష ప్రచారం చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని ధ్వజమెత్తారు. నన్ను ఖాసిం రజ్వీతో పోల్చడం విచారకరం.. ఎవరికైనా అన్యాయం చేశానా.. ఎవరినైనా ఇబ్బంది పెట్టినానా.. కేవలం విష ప్రచారం చేసి నాపై బురద జల్లాలని చూస్తున్నారు. ఇక్కడ అన్ని కులాలను, మతాలకు సమన్యాయం చేసి అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని వారికి అన్ని పథకాలు అందజేసి న్యాయం చేసా.. గంగా, జమున, తేహజీబ్ లాగా పని చేసి మీ అందరి మన్ననలు పొందిన వాడిని. మీ అజయ్ అన్నని సాదుకొండి.. కాపాడుకుండి.. ఇప్పుడు చేసిన అభివృద్ధికి ఐదు ఇంతలు అభివృద్ధి చేసి చూపిస్తా.. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, కార్పొరేటర్ మక్బూల్, మాజీ కార్పొరేటర్ షౌకత్ అలీ, ఇస్సాక్, మజీద్, బబ్లు, బద్రి, గురుమూర్తి, లింగరాజు, నాని, బిఆర్‌టియు నాయకులు పాషా, షబ్బీర్ పాల్గొన్నారు. 52వ డివిజన్ మైనార్టీ నాయకుడు ఫక్రుద్దీన్ అధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో పువ్వాడ నరేన్, డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, డివిజన్ అద్యక్షుడు బత్తుల తిరుమల రావు, సూత్రాల శ్రీనివాస్, బుర్రి ఇందిర తదితరులు ఉన్నారు.

# పలు కుటుంబలను పరామర్శించిన ముద్వా. కొండూరు

**సత్తుపల్లి అక్టోబర్ 30(మనం న్యూస్):** సత్తుపల్లి మండలం, పట్టణానికి చెందిన మందపాటి ప్రభాకర్ రెడ్డి తండ్రి మందపాటి మాధవ రెడ్డి, కాకర్లపల్లి గ్రామానికి చెందిన కిలారి అన్నపూర్ణమ్మ , ఇటీవల అనారోగ్యంతో చెందటంతో సోమవారం వారి స్వగృహాన్ని సందర్శించి వారి



చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనమైన నివాళులర్పించిన ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు ముద్వా విజయబాబు , సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి , ఉడతనేని అప్పారావు ,కొత్తూరు కోటేశ్వరావు , మల్లి రెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి , వెంకట నారాయణ రెడ్డి , గంద్ర నరోత్తమ రెడ్డి , మానస నాని , ధరావత్ నాగరాజు , యంగల సురేష్ , ఖమ్మంపాటి కాంతారావు ,నాగళ్ల భాస్కర్ , నాగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు గడ్డమీద పుట్టిన మీ బిడ్డను గెలిపించండి

నా కుటుంబమంతా ప్రజా సేవ చేస్తున్నాం.....
ఫోను చేస్తే పలికేవాడిని.. పిలిస్తే వచ్చేవాడిని లోకల్ వాడిని...
అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించండి...
ఐదు సంవత్సరాలు మీకు సేవ చేస్తాను...
నేలపట్ల బహిరంగ సభలో కందాల పిలుపు





**కూసుమంచి, అక్టోబర్ 30(మనం న్యూస్):** కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ,ఎలక్షన్ ప్రచారలంలో భాగంగా నేలపట్ల వచ్చినప్పుడు మీరు చూపించిన ఈ ప్రేమ అభిమానము మీ ప్రేమకు అందరికి నా మనస్ఫూర్తిగా నమస్కరిస్తునా న్ను.ఇప్పటివరకు మన గవర్నమెంట్ కొత్త పథకాలు ఏమి ఇస్తుంది మనమేం చేస్తున్నాం అనేది మన నాయకులు మీకు చాలా క్లుప్తంగా చెప్పారు.నేను గాని నా భార్యగాని నా పిల్లలు 24 గంటల్లో ఎప్పుడు ఫోన్ చేసినా కచ్చితంగా అందుబాటులో ఉండి మీకందరికీ ఏ చిన్న సమస్య ఉన్న నా ఇంటి సమస్యలగా ప్రతి ఒక్కరికి నాకు చేతనైన సహాయం చేశా. ఎవరో వచ్చి ఏదో చేస్తారనేది అబద్ధం,ఈ నేల మీద పుట్టిన పాలేరు గడ్డ మీద పుట్టిన మీ బిడ్డని కచ్చితంగా మీరు నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి.నాకోసం ఒక రోజు ఓటు వేయండి,ఐదేళ్లు మీ గురించి నేను కష్టపడతాను అని హామీ ఇచ్చారు , ప్రజలు ఎప్పుడు ఫోన్ చేసిన పలికేవాడిని ,ఎప్పుడు ఎక్కడికి కార్యక్రమానికి రమ్మంటే అక్కడికి వచ్చేవాడిని లోకల్ మీ బిడ్డను నన్ను నమ్మండి, లోకల్ వాడిని నాకు ఒక్కసారి ఓటేస్తే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడి పని చేస్తాను, అత్యధిక ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించండి అని కందాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల ఎంపీటీసీ దోమల సంతోషం, గ్రామ టిఆర్ఎస్ నేత దోమల వెంకులు, దోమల మోహన్, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటిసి ఇంటూరి బేబీ, రామ సహాయం బాలకృష్ణారెడ్డి ,చాట్ల పరశురాం, సోషల్ మీడియా అధ్యక్షులు బాలకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు నెల్లూరు వీరభద్రం, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా , కొక్కిరేణి సీతారాములు, జలచెరువు ఎంపిటిసి అంబాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా ఆదివాసీల మనుగడ



**కారేపల్లి, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** ఆదివాసి పోరాటయోధుడు కొమురం భీం ఆశయాలకు అనుగుణంగా ఆదివాసి ప్రజలు సాగించాలని జిల్లా ఆదివాసి నాయకులు బోర్ర స్వామి అన్నారు. కొమురం భీం 83వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం కొమరం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్, జంగిల్, జమీన్ అని నినాదంతో ఆదివాసి జీవితాలలో వెలుగు నింపిన కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో నేటి ప్రభుత్వాలు వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్ని పాలక ప్రభుత్వాలు మారినా ఆదివాసీ ప్రజలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని అన్నారు. సమాజం ముందుకు పోతున్న ఆదివాసి జీవన విధానం మాత్రం అక్కడే ఆగిపోయిందని, ఆదివాసీ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ముందున్నప్పుడే అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడం సాధ్యమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పూనెం శివరాం, వట్టం నాగేశ్వరావు, కల్తి రాంప్రసాద్, ఈసాల రాంబాబు, ఈసం భాస్కర్, చీమల శీను, కల్తీ పాండు, ఈసాల వెంకన్న, ఈసం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మల్లీ భట్టీని గెలిపించండి

## 6 గ్యారంటీ పథకాలను 100 రోజుల్లో అమలు
## అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని





**మధిర, అక్టోబర్ 30(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 డివిజన్లో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టీలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మల్లు భట్టి విక్రమార్కకి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలంగాణాలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీయార్ నియంత పాలనకు చరమగీతంపాడే రోజు త్వరలోనే ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు ముఖ్యమైన గ్యారెంటీ పథకాలు1) పెరిగిన ధరలతో విసిగిపోతున్న ఆడబిడ్డలకు తోడుగా ఉండేందుకు 'మహాలక్ష్మి పథకం'2) భంగపడ్డ రైతులకు భరోసా కల్పించడానికి 'రైతు భరోసా పథకం:'3) విద్యుత్ ధరలతో సతమతవుతూ.. చీకటి అలుముకున్న పేద ప్రజల ఇంట్లో వెలుగులు నింపేందుకు 'గృహ జ్యోతి పథకం'4) నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించి వారి కుటుంబాలకు రక్షణ కల్పించడానికి 'ఇందిరమ్మ ఇళ్లు పథకం'5) నిస్సహాయయులైన నిరుద్యోగుల జీవితాలను నిలపెట్టడానికి 'యువ వికాసం6) సమస్యలతో సతమతమవుతున్న వారిని ఆదరించేందుకు 'చేయూత పథకం'ఇలాంటి మరెన్నో అద్భుతమైన పథకాలు పేద ప్రజలకు ఉపయోగపడేవి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతుందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ, మండల వివిధ హోదాలలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మొదలగువారు పాల్గొన్నారు.

# మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ జడ్పిటిసి దంపతుల ప్రచారం





**ఏన్కూరు, అక్టోబర్ 30(మనం న్యూస్):** వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ఏన్కూరు జడ్పిటిసి దంపతులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని భద్రుతండా గ్రామపంచాయతీలోని భీమ్లా తండాలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, కాలనీ నాచారంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ గోడపత్రికలు అంటిస్తూ ప్రచారం చేశారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందాయని, అభివృద్ధిని చూసి ఓటేయాలన్నారు. మదన్ లాల్ ను గెలిపించి కేసిఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, సర్పంచ్ భూక్య శివ, ఎంపిటిసి వాసిరెడ్డి, నామ వెంకయ్య, పొన్నం హరికృష్ణ, భూక్య బాలాజీ, పటాన్ జలాల్ ఖాన్, ఏరువ నవీన్, సుధాకర్, శివకృష్ణ, కృష్ణ, జుంకీలాల్, కిషన్ కుమార్, అజ్మీర రైలు, పూర్ణకంటి నాగరాజు, ధర్మ, వేణు, రమేష్, నజీర్, షేక్ బాజీ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళా



**కల్లూరు, అక్టోబర్ 30( మనం న్యూస్):** కల్లూరు లయన్స్ క్లబ్ సహకారంతో అర్హులైన దివ్యాంగులందరికీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మండలంలోని నూతన బస్టాండ్ వద్ద ఉచిత బస్ పాస్ మేళ నిర్వహించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి తెలిపారు.లయన్స్ క్లబ్ సహకారంతో దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ మేళ నిర్వహించడం అభినందించ దగ్గ విషయమని అన్నారు. అర్హులైన దివ్యాంగులందరూ సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫోటో తీసుకుని సకాలంలో హాజరై బస్ పాస్ తీసుకోవాలని కోరారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చునని అన్నారు. బస్ పాస్ మేళను మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ప్రధానోపాధ్యాయునికి సన్మానం



**ఏన్కూరు, అక్టోబర్ 30(మనం న్యూస్):** మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న భూక్య లక్ష్మాకు కేసుపల్లి బదిలీ కాగా సోమవారం ఆయనను మాజీ ఎంపీటీసీ వాసిరెడ్డి నాగేశ్వరరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా భూక్య లక్ష్మా పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, రాంబాబు, నరసింహారావు, రవి, అంగన్వాడి టీచర్ రత్నమణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మధిరలో లింగాల కమల్ రాజు ప్రచారం

**మధిర, అక్టోబర్ 30(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. సోమవారం నాడు ఉదయం మధిర పట్టణం లోని మెయిన్ రోడ్డు నందు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.. అలానే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర పట్టణ అభివృద్ధి సాధ్యమైందని, 100 పడకల ఆసుపత్రి, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పార్కుల నిర్మాణం సహా కోట్లాది రూపాయల అభివృద్ధిని మధిర కు అందించిన ఘనత కేసిఆర్ దే అన్నారు.. నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల పోలింగ్ లో ఓటేసి ఆశీర్వదించాలని తద్వారా మీ అందరికీ అండగా నిలబడి ప్రజలందరి సహకారంతో మధిర ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.. రూ.30 కోట్ల రూపాయలతో మధిర పట్టణం లో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు.మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే బీఆర్ఎస్



ప్రభుత్వంలో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు...ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలేరు సమగ్రాభివృద్ధి కోసం కందాళను గెలిపించండి

- ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్న ఏకైక నాయకుడు
- ఆపదలో నేనున్నానంటే ఆపద్బాంధవుడుగా ఆదుకునే నేత
- ఓటర్లకు కందాల దీప్తి రెడ్డి పిలుపు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 30(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కందాళ ఉపేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఓటర్లకు ఉందని ఆయన కుమార్తె కందాల దీప్తి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాకరవాయి బీరోలు గ్రామాల్లో ఆమె ఇంటింట ప్రచారం ప్రారంభించారు తన తండ్రి పాలేరు నియోజకవర్గంలో ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్నాడని ఏ ఒక్కరు ఆపదలో ఉన్న ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారని ఆమె ఆయన సేవలను గుర్తు చేశారు గుడిలో బడిలో ప్రజల మదిలో కందాల ఉపేందర్ రెడ్డి ఉన్నారని ఆమె చెప్పారు ప్రజలకు సేవ చేయాలనే దృఢ లక్ష్యంతో తమ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలేరు నియోజకవర్గంలో ప్రజలను తమ కుటుంబ సభ్యుల చూసుకున్నామని ఆమె చెప్పారు గ్రామాల్లో గుడులు బడులు నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ లతోపాటు విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశామని చెప్పారు విద్య యొక్క ప్రాముఖ్యత ఉపేందర్ రెడ్డి కి తెలుసు కాబట్టే ఏ ఒక్కరూ చదువును మధ్యలో ఆపేయకూడదని పేదరికం అడ్డు రాకూడదని పేదరికంలో ఉన్న మట్టిలో మాణిక్యం లాంటి ఉన్నత చదువులు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉన్నత చదువులు చదివించిన ఏకైక వ్యక్తి పాలేరు నియోజకవర్గంలో ఒక్క కందాల ఉపేందర్ రెడ్డి మాత్రమే గుర్తుకొస్తారని ఆమె పునరుద్ఘాటించారు. పాలేరు ప్రజలకు మరింత సేవ చేసేందుకు వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించి శాసనసభకు పంపాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణరెడ్డి ఎంపిటిసి ఏనుగుల మాలతి శ్రీధర్ కోట అశోక్ రెడ్డి కొత్తపల్లి సత్తిరెడ్డి బండారు దేవేందర్ రెడ్డి కొప్పుల శ్రీనివాస్ రెడ్డి లింగమల్ల ఇస్సాక్ చిర్రా కృపానందం తదితరులు పాల్గొన్నారు

# వైరాలో పోటికి సీపీఎం సన్నద్ధం



**కారేపల్లి రూరల్, అక్టోబర్30 (మనంన్యూస్);** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పొత్తుపై కాంగ్రెస్ తేల్చక పోవటంతో సీపీఐ(ఎం) స్వతంత్రంగా, వామపక్షాలు, భావ సారూప్యత గల పార్టీల మద్దతుతో వైరాతో పాటు రాష్ట్రంలోని బలం ఉన్న స్ధానం లో పోటీకి సన్నద్ధం చేస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. సోమవారం కారేపల్లి మండలం ఎర్రబోడులో మండల స్ధాయి విస్తృత స్ధాయి సమావేశం తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పొత్తు ధర్మానికి అనుగుణంగా సీపీఐ(ఎం) సర్దుబాటు ధోరణిలో ఉన్నా కాంగ్రెస్ నేతలు పట్టుదలకు పోతుందన్నారు. వైరా స్ధానం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థి నవంబర్ 9న నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. సీపీఐ(ఎం) గెలుపుకు కార్యకర్తలు క్షేత్రస్ధాయిలో ప్రచారం రంగంలో దిగాలని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాలతో ప్రజలలో మమైకమైన సీపీఐ(ఎం) కు ప్రజల మద్దతు పుష్కలంగా ఉందన్నారు. బూర్జువా పార్టీలు ప్రచార్భోటాలు తప్ప ప్రజల సమస్యలపై ప్రశ్నించిన, ఉద్యమించిన దాఖలాలు లేవన్నారు. క్షేత్రస్ధాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటి సీపీఐ(ఎం) పట్ల ఆదరణ పెరిగిందన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం క్షేత్రస్ధాయిలో ప్రచారం ను ప్రారంభించాలని కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు మెరుగు రమణ, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, దారావత్ సైదులు, దాసరి మల్లయ్య, కరపటి సీతారాములు, కే.ఉమావతి, పండగ కొండయ్య, కల్తి రామచంద్రు, యనమగండ్ల రవి, కుర్సం శ్రీను, ఎండీ.ఇస్మాయిల్, ఎజ్జు రత్నం, మండల వెంకన్న, ఎస్కే.సైదులు, మన్నెం బ్రహ్మయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో

## ...జెడ్పీటీసీ బెల్లం శ్రీను పుట్టినరోజు వేడుకలు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 30 (మనం న్యూస్):** స్థానిక జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ తన జన్మదిన వేడుకను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో జరుపుకున్నారు. గడపగడపకు కాంగ్రెస్ లో భాగంగా సోమవారం ప్రసాద్ రెడ్డి బచ్చోడుకు రాగా.. ఈ కార్యక్రమానికి హాజరైన బెల్లం శ్రీనుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం అరవింద్ రెడ్డి నివాసంలో బెల్లం శ్రీనివాస్ చేత కేక్ కట్ చేయించి, ప్రసాద్ రెడ్డి ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని .. కేక్ తినిపించారు. నిరంకుశ పాలనను అంతమొందిం చేందుకు పొంగులేటి శీనన్నను అంతా కలిసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, కొప్పుల అశోక్, బచ్చోడు సర్పంచ్ రామ సహాయం అనిత రెడ్డి, హస్నాబాద్ సర్పంచ్ బొబ్బిలి భరత్



చంద్ర, మోరపాక నాగయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి, వనవాసం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతమైన ఎన్నికల కోసం పోలీస్ కవాతు



**కారేపల్లి, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామాల్లో పోలీసుల కవాతు నిర్వహిస్తున్నట్లు వైరా ఏసిపి రహమాన్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, కారేపల్లి గ్రామాలలో కేంద్ర బలగాలతో వీధులలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వినియోగించుకునే విధంగా ఉండాలన్నారు. అందుకోసమే గ్రామాలలో ప్రజలకు అండగా ఉన్నామని సంకేతం ఇచ్చేందుకు ఈ విధమైన కవాతులు నిర్వహిస్తుంటామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి చర్యలకు వెనుకాడబోమని, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి, వైరా సీఐలు బి తిరుపతిరెడ్డి, ఎన్ సాగర్, కారేపల్లి, వైరా, కొణిజర్ల, జూలూరుపాడు ఎస్సులు పుష్పాల రామారావు, ప్రసాద్, శంకర్రావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు



**దమ్మపేట, అక్టోబర్ 30(మనం న్యూస్):** దమ్మపేట మండలం మందలపల్లి దమ్మపేట, మొద్దులగూడెం గ్రామాలలో వానాకాలం సీజన్ నందు సాగుచేసిన వరి నందు కల్తీ వరి విత్తనాలు కల్తీ జరిగాయని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి ఏడిఏ జి లాల్ చంద్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు కో ఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ శివకుమార్ వరి పొలాలను పరిశీలించారు. కల్తీ విత్తనాలు వచ్చిన రైతులతో వరి పంట నందు కల్తీ విత్తనాలు వచ్చాయని నిర్ధారిస్తూ రిపోర్టును రెండు మూడు రోజులలో అందజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఈ ఓ వినోద్ రైతులు అయినా పి బుజ్జి, శ్రీనివాసరావు,బాల రవి, ఏ వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ పూజారి మృతి



**కారేపల్లి, అక్టోబర్ 30 (మనం న్యూస్) ;** మండల కేంద్రమైన కారేపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులోని శివాల యంలో అర్చకత్వం నిర్వహిస్తున్న పూజారి గుండు రామచంద్రమూర్తి (58) సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. బ్రెయిన్ స్ట్రోక్ తో గత ఐదు రోజుల క్రితం హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం గాంధీ వైద్యశాలకు చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం ఉదయం శ్వాస విడిచారు. మధ్యాహ్నం రెండు గంటలకు కారేపల్లిలోని రామచంద్ర మూర్తి నివాసంలో మృతదేహాన్ని సందర్శనకు ఉంచారు. సుమారు గత 40 సంవత్సరాలుగా కారేపల్లి గ్రామంలో అర్చకత్వం నిర్వహిస్తూ మండల వ్యాప్తంగా సుపరిచితులుగా ఉన్న రామచంద్రమూర్తి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా రామచంద్ర మూర్తి కారేపల్లి కామేపల్లి గార్ల మండలాలకు సంబంధించిన శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘాన్ని దిగ్విజయంగా నడిపించడంతో పురోహితులు తమ సంఘానికి శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. రామచంద్ర మూర్తి మృతదేహాన్ని పరిసర ప్రాంత ప్రజలతోపాటు పురోహితులు వచ్చి సందర్శించి నివాళులు అర్పించారు.

# గత సంవత్సరం కంటే స్వల్పంగా తగ్గిన జాతర ఆదాయం

- జాతర పూర్తి ఆదాయం 26 లక్షల 16 వేల 145
- హుండీ ఆదాయం 10320 తగ్గుదల

**కారేపల్లి రూరల్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** సింగరేణి మండలంలో అతిపెద్ద జాతరగా భావించే కోట మైసమ్మ జాతర ముగింపు చివరి రోజు అయిన సోమవారం హుండీ లెక్కింపు ప్రక్రియ ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు పర్యవేక్షణలో లెక్కింపు కొనసాగింది. జాతర సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి కారేపల్లి ఎస్సై పి రామారావు ల పర్యవేక్షణలో చేసిన బందోబస్తు ఏర్పాట్లు విజయవంతమయ్యాయి. దసరా పండుగ పర్వదినమైన విజయదశమి రోజున ప్రారంభమైన జాతర నిరంతరాయంగా 8రోజులపాటు కొనసాగింది. భక్తుల కానుకల రూపంలో ఆరు లక్షల 95 వేల 855 లభించాయి. కాగా గత సంవత్సరం 7 లక్షల 6175 రూపాయలు లభించగా గత సంవత్సరం కంటే పదివేల మూడు వందల ఇరవై రూపాయలు తగ్గినట్లు ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు తెలిపారు. గత సంవత్సరం అన్ని రకాల ఆదాయాలతో కలిపి 26,40,597 గాను, ప్రస్తుతం అన్ని రకాల ఆదాయాలతో కలిపి 26,16,145 వచ్చాయని, మొత్తం రూ.24,452 లోటు బడ్జెట్ ఏర్పడినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారని,భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించామని అన్నారు.ఆలయ అర్చకులు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని అన్నారు.జాతర ప్రశాంతంగా జరిగేందుకు సహక రించిన కారేపల్లి రూరల్ సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్ఐ పుష్పాల రామారావు, పోలీస్ సిబ్బంది, స్థానిక సర్పంచ్





బానోత్ బస్సీలాల్, పంచాయతీ సిబ్బంది, ఆలయ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పాలేరు నియోజకవర్గంలో ఒంటరిగానే పోటీ

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 30(మనం న్యూస్):** కాంగ్రెస్ చెప్పినట్లుగానే మిర్యాలగూడతో పాటు వైరా అసెంబ్లీ సీట్లను సీపీఐ (ఎం)కు కేటాయించకపోతే లౌకిక శక్తులను కలుపుకొని విడిగా పోటీ చేస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. నిర్ణయం వెంటనే తెలపకపోతే తమ పార్టీ అధినాయకత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు వచ్చేది ఉండదని హెచ్చరించారు. తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో వేగినాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు మరియు ముఖ్యుల సమావేశంలో నున్న నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లౌకికశక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆ ప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. సీపీఐ(ఎం)తో పొత్తు పట్ల కాంగ్రెస్కు సీరియస్నెస్ లేదని అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ గానీ, బీజేపీ అనుకూల శక్తులేవీ గెలవొద్దని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ఆ ప్రాధాన్యతను గుర్తించి మిర్యాలగూడతో పాటు వైరా స్థానాన్ని ఇస్తే కాంగ్రెస్తో పొత్తుకు తాము సిద్ధమన్నారు. లేదంటే ఇంకా ఎన్నిమెట్లో దిగటం కుదరదన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ(ఎం)కలిస్తే ఏంటో చూపించాలంటే ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటి సరళ మాట్లాడుతూ కాంగ్రెస్ తో పొత్తు లేకపోతే పాలేరు నియోజకవర్గం లో ఒంటరిగానే పోటీ చేస్తామని, వామపక్షాలు కలిస్తే



వామపక్షాలతో కలిసి పోటీ చేసేందుకు సిపిఎం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ బసురుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శీను మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ బింగి రమేష్ తుళ్లూరి నాగేశ్వరావు కొత్తపల్లి వెంకన్న సైదులు వెంకటరామిరెడ్డి, దొండేటి నిర్మల్ రావు పప్పులో ఉపేందర్ తదితరులుపాల్గొన్నారు

# ఏజెన్సీలో ఎన్నికల ప్రచారం... భయం.. భయం

...నియోజకవర్గంలో మావోయిస్టు ప్రభావిత మండలాలు
...వారంలో ముగ్గురు మిలిటెంట్లు, ముగ్గురు కొరియర్ లను అరెస్ట్ చేసిన పోలీసులు
...భారీగా పేలుడు సామాగ్రి స్వాదీనం
....ఎన్నికలు బహిష్కరించాలని పిలుపు ఇచ్చిన మావోయిస్టులు

**భద్రాచలం, అక్టోబర్ 30 (మనం న్యూస్):** భద్రాచలం ఏజెన్సీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులలో భయం నెలకొంది.నియోజకవర్గంలోని ఐదు మండలాలలో దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజీడు మావోయిస్టు ల ప్రభావం ఉండడంతో అభ్యర్థులు మారుమూల గ్రామాలలో ప్రచారం నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. వారం రోజుల క్రితం సరిహద్దున గల చతిస్గడ్ రాష్ట్రంలో బీజేపీ నేత బిర్జు తారామ్ ను మావోయిస్టులు హత్య చేయడం, మంగళవారం ప్రతిపక్ష, పాలక పక్ష నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ లను కార్పొరేట్ రాజకీయ నాయకులని విమర్శిస్తూ,బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని కోరుతూ మావోయిస్టు అగ్ర నేత అజాద్ ఒక లేఖను విడుదల చేయడం చర్చ నీయాంశం అయ్యింది. చర్ల మండలం సరిహద్దు గ్రామం పూసుగుప్పలో ప్రెషర్ మైన్ పేలి ఒక ఆవు చనిపోయింది. ఏజెన్సీ లోని పలు ప్రాంతాలలో ఎన్నికలు బహిస్కరించాలంటూ మావోయిస్టులు గోడ ప్రతులను అతికించారు.గతంలో మావోలు అధికార పార్టీ నాయకులనే టార్గెట్ చేసేవారు. కానీ తాజాగా విడుదల చేసిన లేఖలో ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నేతను కూడా టార్గెట్ చేస్తూ విమర్శించడంతో అభ్యర్థులలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలక్షన్ కోడ్ వెలువడిన తర్వాత భద్రాచలం నియోజకవర్గంలో పోలీసులు ముగ్గురు మిలిటెంట్ లతో పాటు ముగ్గురు మావోయిస్టు కొరియర్ లను అరెస్ట్ చేసి పెద్ద ఎత్తున పేలుడు సామాగ్రి స్వాదీనం చేసుకున్నారు. ఈ సంఘటనలతో అభ్యర్థులు కేవలం మండల హెడ్ క్వార్టర్స్ లోనే ప్రచారం




నిర్వహించాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది. మారుమూల గ్రామాలు సమస్యాత్మకం కావడంతో ప్రచార భాద్యతలు లోకల్ కేడర్ లకు అప్పగించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎం పి పొంగులేటితో కలిసి భద్రాచలం టూ వాజేడు వరకు రోడ్ షో నిర్వహించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. మావోయిస్టుల హెచ్చరికతో రోడ్ షో రద్దు చేసుకునే అవకాశం ఉందని తెలిసింది.

## రామదండు హిందూ చైతన్య వారి ఆధ్వర్యంలో 108 గ్రామాల్లో హనుమాన్ చాలీసా



**దమ్మపేట, అక్టోబర్ 30(మనం న్యూస్):** దమ్మపేట మండలం దమ్మపేట అర్బన్ కాలనీ గ్రామం కోదండ రామాలయంలో రామదండు హిందూ చైతన్య వేదిక వారు 108 గ్రామాలలో హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తూ సోమవారం రోజు ఏడో వారంలో భాగంగా నగర సంకీర్తన హనుమాన్ చాలీసా సత్సంగం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లిపల్లి ఆశ్రమం నుండి గోమాతాజీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులందరికీ సనాతన ధర్మ విశిష్టతను తెలియజేసి గ్రామాలలో పిల్లలకు పెద్దలకు హనుమాన్ చాలీసా భజన సత్సంగం లాంటి కార్యక్రమాల వల్ల ఎన్నో మంచి అలవాట్లు నేర్చుకుంటారని ఎంతో విశిష్టత కలిగి ఉంటారని తెలిపారు. రామదండు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వర్ధన్ అమ్మగారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దమ్మపేట హనుమాన్ సేన భక్త బృందం దమ్మపేట అర్బన్ కాలనీ గ్రామస్తులు గ్రామ పెద్దలు మరియు హిందూ బంధువులురామదండు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్ద కొండయ్య రామదండు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండపల్లి నాగవర్తిని గారురామదండు రాష్ట్ర నాయకులు చాప బాబూరావు ధారావత్ దుర్గాప్రసాద్ గ్రామ ప్రజల భక్తులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ కి సహకరించే స్థానిక అధికారులపై ఫిర్యాదు చేస్తాం



**పాల్వంచ, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** కొత్తగూడెం నియోజక వర్గం లో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కొందరు స్థానిక అధికారులు అధికార పార్టీ కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, వారిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు, ఐ కార్, బోర్డు మెంబర్ బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాల్వంచ పట్టణం లోని ఆయన స్వగృహం లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార పార్టీ కి చెందిన కొందరు నేతలు వార్డు ల వారీగా లిక్కర్ ను పెద్ద ఎత్తున డంప్ చేస్తున్నారని, వారికీ సంబందించిన బెల్టు షాపుల్లో భారీ ఎత్తున మధ్యం అమ్ముతున్న ఆబ్కారీ శాఖ అటు వైపు కన్నెత్తి చూడటం లేదని తెలిపారు. ఎన్నికల నిఘా కోసం ఏర్పాటు చేసిన టెంట్ల సాక్షిగా లిక్కర్ తరలి వెళ్తున్న పట్టించుకోక పోవడం దారుణం అని అన్నారు. ఇప్పటికే ప్రచారం చేస్తున్న అధికార పార్టీ అభ్యర్థి ప్రతి రోజు రోజు వారీ కార్యక్రమాలకు సంబంధించి లక్షల రూపాయల్లో ఖర్చు పెడుతుంటే కట్టడి చెయ్యాల్సిన అధికారులు కొందరు అధికార పార్టీ అభ్యర్థికి సహకరిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గం లోని అధికార పార్టీ కి సంబందించిన పనులకు అక్రమంగా రాత్రి పగలు ఇసుకను తరలిస్తున్నా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొందరు అధికారులు ఇప్పటికే ఈ నియోజకవర్గం లోని కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీలకు చెందిన 57 వార్డు లకు 105 గ్రామ పంచాయితీలకు పెద్ద ఎత్తున డబ్బుల పంపిణి జరుగుతుందని అన్నారు. ఈ అంశాల అన్నిటి పై అధికారులు సీరియస్ యాక్షన్ తీసుకోని అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల నియమావళి కి అనుగుణంగా పని చెయ్యాలని లేనిఎడల రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్ ,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు మురళి లు పాల్గొన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లపై సమీక్ష

...'విసి'లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనంప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనే కేంద్ర ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్ తెలిపారు. సోమవారం ఢిల్లీ నుండి పోలింగ్ సన్నద్ధతపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు అన్ని అర్ ఓ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు సమయపాలన పాటించాలని చెప్పారు. ప్రతి నామినేషన్ ఆన్ లైన్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అందుబాటులో ఉన్న గుర్తులను మాత్రమే కేటాయించాలని అన్నారు.నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ, బ్యాలెట్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్స్ సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాల భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే సెక్టార్ అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతుల కల్పన పై శ్రద్ధ వహించాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది, మీడియా ప్రతినిధుల, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తు.చ. తప్పక అమలు చేయాలని, సి విజల్ యాప్ వినియోగంపై ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు.ఎన్నికల మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఎన్నికల రికార్డులకు సంబంధించి ప్రతి అంశం భద్రపరచాలని అన్నారు. రాజకీయ పార్టీలకు , అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తనిఖీలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే సీజర్స్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, 10 లక్షల కంటే అధికంగా నగదు పట్టుకుంటే ఐటి అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిబంధనల మేరకు నిర్వహించాలని, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి వినీత్, ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్, ఎఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ రాంబాబు, సీజర్స్ కమిటీ అధికారులు మధుసూదన్ రాజు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా యువ నాయకుల ప్రచారం..

...ఇంటింటికీ గులాబీ సైన్యం ..
...రేగా గెలుపే మా లక్ష్యం..
...యువజన నాయకులు..



**కరకగూడెం, అక్టోబర్ 30 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలో టిఆర్ఎస్ శ్రేణులు ప్రచార జోరు పెంచారు. 16 గ్రామపంచాయతీలలో బూత్ కమిటీలను నియమిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ మూడోసారి గెలుపుకై మండల అధ్యక్షుడు ఎంపీపీ , యువజన నాయకత్వం ఆధ్వర్యంలో విస్తృతంగా రేగ గెలుపుకై ప్రచారం చే స్తు న్నా ర ం . బూ త ం క ం సంబంధించిన పద్మాపురం, రఘునాథపాలెం తాటి గూడెం, సమత్ బట్టుపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే,పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోసం గులాబీ సైన్యం ఇంటింటికీ తిరుగుతూ...కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలను ప్రజలను వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్,గ్రామ కమిటీ అధ్యక్షులు మలకం వెంకటేశ్వర్లు,మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,రావుల శ్రీను,సుతారి నాగేష్,ఇర్ప నాగేష్,గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుషేలుడు,చిట్టి సతీష్,లెలిన్,దిలీప్,గోగు,శ్రీను వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బాణసంచా దుకాణదారులతో సమావేశం

### మున్సిపాలిటీ కమిషనర్ ఉమామహేశ్వరరావు



**మణుగూరు, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** మణుగూరు నందు దీపావళి 2023 పండగ సందర్భంగా బాణాసంచా దుకాణాలను నిర్వహిస్తున్న వ్యాపారస్తులతో మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపాలిటీ కార్యాలయం నందు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కమిషనర్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ మనుగూరు మున్సిపాలిటీ పరిధిలో 12 దుకాణాలకు దరఖాస్తులు వచ్చాయని దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రామాణికంగా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రతి షాప్ షాప్ కు మధ్య మూడు మీటర్ల దూరం, అందుబాటులో ఇసుక, నీరు తప్పక ఉంచుకోవాలని జాగ్రత్తలను తెలియజేశారు. షాపులు నిర్వహించే సమయంలో పరిసరాలు యందు చెత్త పారవేయకుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన కుండీలలో మాత్రమే చెత్తను పారవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది మాధవి, తుకారం బాణాసంచా దుకాణదారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక

### నియోజకవర్గ అభివృద్ధిని చూసే బిఆర్ఎస్ లో చేరికలు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** మణుగూరు మండలం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై బుగ్గ గ్రామపంచాయతీకి నుంచి కాంగ్రెస్‌కి చెందిన సుమారు 15 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పని చేయాలని, ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించి చేసిన పనులను చెప్పండంటూ పిలుపునిచ్చారు. పేదల జీవితాలలో వెలుగులు నింపేలా మ్యానిఫెస్టో ఉన్నదని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గం లోని అభివృద్ధి మండలాల్లోని జరిగిన అభివృద్ధి చూసి ఇతర పార్టీలో చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రము ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ప్రతి కుటుంబానికి ఏదో విధంగా లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు.

## మండల కేంద్రంలో వైభవంగా చెన్నరాయుడు సేవా



**బూర్గంపహడ్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** బూర్గంపహడ్ మండల కేంద్రంలో చెన్నరాయుడు కత్తులు తిప్పుతూ పుర వీధుల్లో సేవా పూజారీలు కనుల విందుగా చెన్నరాయుడు దైవాల ఊరేగింపు చేశారు. సుమారు 10 గంటలుగా కొనసాగిన సేవమేళా తాళాలతో అంగరంగవైభవంగా ఊరేగించారు. బుగ్గపాడు నాగులమ్మ గుడి నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విమర్శలు వదలి.. అభివృద్ధిని ప్రజలకు పంపండి..

రేగన్న గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..
ప్రచారంలో కీలక భూమిక సోషల్ మీడియానే ..
ప్రతి ఒక్క కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలి..
రేగన్న చేసిన అభివృద్ధి పనులు ప్రతి గడపకూ చేరాలి..
ఎంపీపీ రేగా కాళిక, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి..



**కరకగూడెం, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియానే కింగ్ మేకర్ అని, ప్రత్యర్థుల విమర్శలు వదలిపెట్టి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరవేయాలని, రేగన్న గెలుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రచారంలో కీలక భూమిక సోషల్ మీడియానేనని, తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్నే హ్యాట్రిక్ సీఎం అని, బీఆర్ఎస్ పార్టీ గెలుపులో ప్రతి ఒక్క కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలని, రేగన్న చేసిన అభివృద్ధి పనులు ప్రతి గడపకూ చేరాలని సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి అన్నారు. కరకగూడెం మండలం సోషల్ మీడియా ప్రత్యేక సమావేశం సోమవారం కరకగూడెం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావులో సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కరకగూడెం మండలంలో ఉన్న 14 బూత్లలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బూత్ స్థాయి అధ్యక్షులుగా మైపా ముకుందరావు, సిద్ధి సునీల్ను నియమించారు. ముందుగా ఈ ముప్ఫై రోజులు రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.. మా పోరాటం సోషల్ మీడియా ప్రచారంలో నేటి నుంచి ఒకపై యుద్ధమే..అన్న ప్రతిజ్ఞను సోషల్ మీడియా సభ్యులతో చేయించి సోషల్ మీడియా వారియర్స్లో ఉత్సాహాన్ని నింపారు.

అనంతరం కర్నే మురళి మాట్లాడుతూ.. రేగన్న సొంత మండలమైన కరకగూడెంలో భారీ మెజార్టీ లక్ష్యంగా సోషల్ మీడియా వారియర్స్ పనిచేయాలని, మండలంలో బీఆర్ఎస్ పార్టీ అత్యంత బలంగా ఉందని, కేవలం బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఫలాలను మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. రేగన్న గెలుపుకోసమే మా ఆరాటం.. మా పోరాటమని, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్దే అధికారమన్నారు. ప్రతి బూత్ స్థాయికి చేరేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోనే విజయభావుటా ఎగురవేయడానికి మూలకారణమని, మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. పినపాక నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చేరువ చేయాలని, ఈ నెల రోజులు ప్రధాన భూమిక పోషించాలన్నారు. రాబోవు ఎన్నికల్లో సోషల్ మీడియాదే కీలక పాత్ర అన్నారు. పినపాకలో రేగన్న గెలుపే లక్ష్యంగా శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కటకం లెనిన్, సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమళ్ల ప్రవీణ్, సోషల్ మీడియా వారియర్స్ రామటెంకి పూర్ణ చంద్రశేఖర్, గిద్దె సాయి కిరణ్, గాందెర్ల సతీష్, ఊకె నరేష్, ధర్మారపు సంతోష్, నరేందర్, శ్రీనివాస్, శ్యామ్, ప్రకాష్, శ్రీను, సూర్యం, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# శ్రీ ప్రగతి లాజిస్టిక్స్ ఫ్యాక్టరీలో గుండెపోటుతో ఒకరి మృతి






**బూర్గంపహాడ్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం నకిరేపేట రోడ్డులో గల శ్రీ ప్రగతి లాజిస్టిక్స్ లో ఊకం లక్ష్మీనారాయణ మృతి తో విషాద ఛాయలు అలముకున్నాయి. శ్రీ ప్రగతి లాజిస్టిక్స్ ఫ్యాక్టరీలో కాంట్రాక్టర్ కారం నరసింహారావు దగ్గర రోజువారి కూలీగా పనిచేస్తున్న ఊకం లక్ష్మీనారాయణ కు దాహం వేయడంతో మంచినీళ్లు తాగుతున్న సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చి సడన్ గా చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. లక్ష్మీనారాయణ బంధువులు గ్రామస్తులు బాడీని ఆఫీస్ గేటు లోపల ఉంచారు. అతని భార్య తల్లి పిల్లల రోదనలు అక్కడున్న వారికి కంటనీరు పెట్టించాయి. లక్ష్మీనారాయణకు భార్య ఇద్దరు పిల్లలు రోజువారి కూలి చేసుకుంటేనే ఇంట్లో గడవడం అంతంతమాత్రమే కానీ కొంతమంది పెద్ద మనుషుల తరహాలో ప్రవర్తించి వారి కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రయత్నం చేశారు. ఇక్కడ ఫ్యాక్టరీలను ఏదైనా అనర్థం జరిగి వ్యక్తి చనిపోతే వారికి మనిషికి ఒక రకంగా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుంది. ఫ్యాక్టరీలలో పని చేయాలి అంటే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండే విధంగా ఫ్యాక్టరీ యజమాన్యం మాట్లాడి చేపిస్తే బాగుంటుందని పలువురు మాట్లాడుకుంటున్నారు. ఇక్కడున్నటువంటి ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నటువంటి వారికి ఏ సమయాన ఏం జరుగుతుందో తెలియక సతమతమవుతున్నారు. నాలుగు నెలల క్రితం ఇదే లక్ష్మీపురంలో చతిస్గడ్ కు చెందిన ఇద్దరు కూలీలు చనిపోవడం జరిగింది. అది మరిచిపోక ముందే మరొక సంఘటన జరగడం అందరినీ కంటతడి పెట్టిస్తుంది.

## వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి జైలు శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనంప్రతినిధి):** వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జి.భానుమతి సోమవారం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, అశ్వాపురం మండలం గొందిగూడెం కు చెందిన కాక లక్ష్మణరావు 2020 జూలై 22న తన ఫిర్యాదులో తన కుమారుడు కాక నవీన్ అతని స్నేహితులు సంతోష్ ప్రసాదులు కలిసి 21 జూలై 2020 న రాత్రి 7:45 ప్రాంతంలో ఏపీ -20 -ఏ5-5313 హోండా మోటార్ సైకిల్ పై డ్యూటీకి అశ్వాపురం వెళ్తుండగా అశ్వాపురం మార్గమధ్యంలో మేల్లవాగు సమీపంలో చింత చెట్టు వద్ద ఎలుకలగూడం కు చెందిన బురఖా చంటి అలియాస్ చంటిబాబు బూర్కా జంపయ్య అలియాస్ జంపన్నలు వారి మోటార్ సైకిల్ వారి హీరో హోండా గ్లామర్ టీఎస్ -03- ఉఎ-9286 హీరో గ్లామర్ మోటార్ సైకిల్ నిలుపుకొని ఆగి ఉండి డిమ్మర్ డిప్పరు కొట్టుచుండగా,ఎదురుగా కాకా నవీను హీరో హోండా మోటార్ సైకిల్ నడుపుకుంటూ తన వాహనం స్లిప్పయి వారి మోటార్ సైకిల్ కు డ్యాష్ ఇవ్వగా,కాకా నవీన్ తో గొడవపడి కాకా నవీన్ నడుపుతున్న మోటార్ సైకిల్ ను లాక్కొని వెళ్లారు. ఇట్టి విషయం కాకా నవీన్ తన ఇంట్లో తెలిపి మోటార్ సైకిల్ ను అడుగుటకు రాత్రి వెళ్లగా వారు ఇవ్వమని చెప్పినందున మనస్థాపం చెంది తన చేను వద్ద రావి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడు అని ఫిర్యాదు చేయగా అప్పటి అశ్వాపురం సబ్ ఇన్స్పెక్టర్ ఈ.రాజేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ దాఖలు చేశాడు. కోర్టులో 14 మంది సాక్షులను విచారిం చారు. బుర్కా చంటిచంటిబాబు ,బుర్కా జంపయ్యజంపన్నల పై నేరా రుజువైన దాని కోర్టు పేర్కొంటూ, ఇద్దరికీ భారత శిక్షాస్మృతి ప్రకారం మూడు సంవత్సరాల సాధారణ కారాగార శిక్ష, 3000 రూపాయల జరిమానా మరియు 384 ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష, 1000 జరిమానా విధిౌచారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పు లో తెలిపారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీరజ్ ఫిర్దౌసి నిర్వహించారు. కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం హరి గోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ (పి. సి.)ఎం.ఈశ్వర్ రావులు సహకరించారు.

# ఓటు వేసి ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**ఆబాద్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆలెం వెంకటేశ్వరు**



**మణుగూరు, అక్టోబర్ 30 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆబాద్ పార్టీ అభ్యర్థి ఆలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి, అభివృద్ధి చేసి చూపిస్తానని అభ్యర్థి ఆలెం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం బూర్గంపాడు మండలం వేపల గడ్డ గ్రామములో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీకి ఇన్నేళ్లు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి కొత్త వారికి అవకాశం ఇస్తేనే మార్పు అంటే ఏంటో తెలుస్తుందన్నారు. ఇప్పటివరకు వారి పరిపాలన ఎలా ఉందో చూశారని, నాకు అవకాశం కలిపిస్తే మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన బాలికలకు క్రీడా సామాగ్రి అందజేత



**బూర్గంపహాడ్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ఉన్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో స్వదేశీ అభివృద్ధి సంస్థ వారి సహకారంతో గుగులోత్ రూప్లా ఆధ్వర్యంలో క్రీడలకు సంబంధించిన మెటీరియల్ అందజేయడం జరిగింది. వాలీబాల్ నెట్ పోల్స్ 2, నెట్ 1,బాల్స్ 2, టెన్నికాయిట్స్ -10 స్కిప్పింగ్ రోప్ -10 , క్యారం బోర్డ్స్-2 , చెస్ బోర్డ్స్-2, ఖో ఖో పోల్స్-2 షటిల్ బ్యాట్స్- 10 , కాక్స్-1 బాక్సె, స్నేక్ బోర్డ్స్-2 క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందచేసారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు డాక్టర్ కపిల్ శర్మ, డాక్టర్ అర్చన, హెల్త్ వాలంటీర్ సోడి గంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి పద్మావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనంప్రతినిధి):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన పలువురు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం శేఖరం బంజర (లాలుతండా),సోనియానగరుకు చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు కొందరు బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శేఖరం బంజరలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై శక్రునాయక్, పసునూరి రవి,బావ్ సింగ్ నాయక్, బాలాజీ, జే.సూర్య, డీ.ఎస్.భాషా, రమ, ప్రమీల, లక్ష్మి, నాగమణి,సతీష్, రామారావు తదితరులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్దార్ పుటం పురుషోత్తం రావు, బత్తినీడి ఆది విష్ణుమూర్తి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ శాఖ అధ్యక్షుడు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేస్తున్న నగదు, మద్యం అంశాలపై సమగ్ర నివేదికలివ్వండి

– జిల్లా ఎన్నికల అధికారి
డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనం ప్రతినిధి):** సీజ్ చేయబడిన నగదు, మద్యం తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులు సమగ్ర నివేదికలు అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పోలీస్, సీజర్స్ గ్రీవెన్స్ కమిటి, రిటర్నింగ్ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సీజర్స్, ఎన్నికల విధులు కేటాయించిన అధికారుల సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ, బెల్టు షాపులు మూసివేత తదితర అంశాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు పట్టుకున్న నగదుకు తక్షణమే రశీదులు అందచేసి గ్రీవాన్స్ కమిటిని ఏ విధంగా సంప్రదించాలో అవగాహన కల్పించాలని చెప్పారు. జిల్లాలో 756 బెల్ట్ షాపులను మూసేసినట్లు చెప్పారు. బెల్టుకాణాలు నిర్వహణపై పటిష్ట నిఘా కొనసాగించాలని చెప్పారు. పట్టుకున్న నగదు, ఆభరణాలు, మద్యం తదితర వస్తువుల యొక్క వివరాలను ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ సిస్టంలో ఆన్లైన్ చేయాలని చెప్పారు. 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, 40 శాతం పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించినందున క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పట్టుబడిన నగదు, ప్రచారంలో భాగంగా పొందాల్సిన అనుమతులపై అవగాహన కల్పనకు జిల్లాలోని ఐదు నియోజకవర్గ రటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో 24 గంటలు పనిచేయు విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రచారానికి కావాల్సిన అనుమతులు జారీలో జాప్యం చేయొద్దని చెప్పారు. ఏ విధంగా దరకాస్తులు చేయాలని రిటర్నింగ్ అధికారులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు



సిబ్బంది ఓటుహక్కు వినియోగానికి నవంబర్ 10వ తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ కొరకు దరకాస్తు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్పి డాక్టర్ వినత్, పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రతీక్జైన్, అశ్వారావుపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాంబాబు, సీజర్స్ కమిటి మధుసూదన్ రాజు, యన్ వెంకటేశ్వర్లు, దుర్గాంబ, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శిరీష, మంగీలాల్, కార్తీక్ పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు హెలిప్యాడ్ పరిశీలన



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనం ప్రతినిధి):** బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వచ్చే నెల 5 వ తేదీన కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులు పరిశీలించారు. బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యమంత్రి కేసీఆర్ అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.ఆయన హెలికాప్టర్ ద్వారా కొత్తగూడెం చేరుకోనున్నందన పట్టణంలోని ప్రగతి మైదానంలో హెలిప్యాడ్ ఏర్పాటు జరుగుతున్నది.ఈ సందర్భంగా మైదానాన్ని ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమాలతో పాటు బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలు సర్ధార్ పుటం పురుషోత్తం రావు, బత్తినీడి ఆది విష్ణుమూర్తి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పరిశీలించారు.

# అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు మృతి

**పినపాక,**

**అక్టోబర్ 30(మనం న్యూస్ ):**



పినపాక మండలం ఎంపీపీఎస్ దుగినేపల్లి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు అనురాధ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గత కొన్ని రోజుల నుంచి అనారోగ్య కారణం హాస్పిటల్లో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఉపాధ్యాయురాలు అనురాధ మృతి పట్ల టిఎస్టిటిఎఫ్ పినపాక శాఖ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

...పదివేల రూపాయల ఆర్థిక సహాయం
...ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న వట్టం రాజు కుటుంబం
...దాతలు ఆదుకోవాలని అభ్యర్థన

**ఇల్లందు, అక్టోబర్ 30 (మనం న్యూస్):**





ఇల్లందు మిషన్ హై స్కూల్ మూడవ వార్డు పరిసర ప్రాంతా నివాసి అయిన వట్టం రాజు వైఫ్ ఆఫ్ అనూష వారికి ఇద్దరు కుమార్తెలు. నెల రోజుల క్రితం అనారోగ్యంతో పెద్ద కుమార్తె మరణించింది. ఇప్పుడు ఇంకొక అమ్మాయి ప్రణీత అకస్మాత్తుగా అనారోగ్య పాలయ్యింది. తల్లిదండ్రి అతి కష్టం మీద హైదరాబాద్ చేరుకున్నారు. దాతల సహాయంతో హాస్పిటల్లో అడ్మిట్ అయినా అనంతరం వైద్యులు రక్త పరీక్షలు చేసి వారు తెలిపిన విషయంతో తల్లిదండ్రులకు దిమ్మతిరిగిపోయింది, బ్లడ్ ఇన్ఫెక్షన్ తో బ్లడ్ మార్పిడి చేసే వైద్యం అందించాలని తెలపడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. నెల రోజుల క్రితం ఒక అమ్మాయి మరణించింది. ఉన్న బిడ్డ అందించడానికి సరైన సొమ్ము లేక ఆర్థిక సహాయం కోసం వాట్సాప్ లో తన పరిస్థితిని వివరిస్తూ మెసేజ్ పెట్టాడు. స్పందించిన దాతలు ముందుకు రావడంతో తన కుమార్తెకు వైద్యం అందుతుందని ఆశించాడు. బ్లడ్ ఇన్ఫెక్షన్ పరిస్థితి తెలిసిన అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ కుమారి ప్రణీత వైద్య ఖర్చుల నిమిత్తం ట్రస్ట్ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి రంజిత్ ఎలుగూరి నగేష్ కలవల ప్రవీణ్ ల ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పల్లెర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రణీత త్వరగా కోలుకోవాలని గత నెల ఒక అమ్మాయిని కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబానికి ఇట్లాంటి దుస్థితి రావటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఆర్థికంగా సాయం చేసిన అనంతరం ప్రణీత తండ్రి కొట్టం రాజు తెలిపిన వివరాల ప్రకారం తాము బ్రతికున్నంత కాలం సాయం చేసిన వారికి రుణపడి ఉంటామని సాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపాడు.

# 12 కిలోల గంజాయి పట్టివేత



**భద్రాచలం, అక్టోబర్ 30 (మనం న్యూస్ ) :** భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకుసోమవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్ ,భద్రాచలం వద్ద ఎస్సు పివిఎన్ రావు, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక కు చెందిన ప్రభు,మంజునాథ్ లు హైదరబాద్ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ ఉంటు, మోటార్ సైకిల్ పై 12 కిలోల గంజాయి ని ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు పరిసర ప్రాంతాలలో ఆనంద్ అనే వ్యక్తీ వద్ద కొనుగోలు చేసి హైదరబాద్ లో సాయి కిరణ్ కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన ఇద్దరు నిందితుల వద్ద నుండి 12 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ 3.45 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ప్రభు, మంజునాథ్ అను ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.

## ఎంపీ ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని ఖండించిన మంత్రి పువ్వాడ..

**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో):** దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మీద ఎన్నికల ప్రచారం సంధర్భంగా కత్తితో దాడి చేసిన ఘటనను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ, ప్రతిపక్షాల పై ప్రజలలో వస్తున్న తీవ్ర వ్యతిరేకత భావన రావడంతో తట్టుకోలేకనే కొందరు వ్యక్తులు దుండగులు ద్వారా భౌతిక దాడులకు దిగుతున్నారని అన్నారు.రాజకీయాల్లో, ప్రజాస్వామ్యంలో హత్యా రాజకీయాలకు తావులేదని, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మదమ్యలోకి రావాలని ఆకాంక్షించారు.

# పినపాక నియోజకవర్గం బియస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వజ్జా శ్యామ్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 30 (మనంన్యూస్):** బియస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థుల రెండవ జాబితా విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కె వి రమణ బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో ప్రధాన కూడలి వద్ద బాణాసంచా కాల్చారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రెండవ జాబితాలో పినపాక నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వజ్జా శ్యామ్ అభ్యర్థిత్వం ఖరారైంది. అదేవిధంగా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇరుప రవికుమార్ ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి వజ్జా శ్యామ్ అభ్యర్థి మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ప్రవీణ్ కుమార్ కు బహుమతిగా అందజేస్తానని ప్రతిజ్ఞ చేశారు



# మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన 40 కుటుంబాలు

**వైరా రూరల్, అక్టోబర్ 30(మనం న్యూస్):** వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన పఠన్ ఖరీముళ్ళ ఆధ్వర్యంలో 40 కుటుంబాలు సోమవారం వైరా లో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు, కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ఆకర్షితులై మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేర్చడం జరిగింది అన్నారు. అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో చూసి ప్రతి ఒక్కరూ సంతోషపడుతున్నారని తెలిపారు. చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకానికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చి కొందరు మాయమాటలు చెప్పిన ప్రజలను మోసం చేయాలని చూస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి అని అన్నారు.వ్యవసాయ రంగం పట్ల అవగాహన లేని కాంగ్రెస్ పంటలు సాగు కీ మూడు గంటల కరెంటు సరిపోతుంది అని చెబుతున్నారు. దేశానికి వెన్నెముక అయిన అన్నదాతలు గమనించాలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగం కి పెద్ద పీట వేశారు, నిరంతరంగా ఉచిత విద్యుత్తు వ్యవసాయానికి అందిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతిగా ఉండి వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు అని అన్నారు, కల్లబొల్లి కబుర్లు చెప్పి కాంగ్రెస్ ను రైతులంతా ఏకమై భూస్థాపితం చేయాలన్నారు, ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం వివరించి ప్రతి ఓటు బి ఆర్ ఎస్ కే పడేలా చూడవలసిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు పై ఉందన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి మీ అందరి సహకారంతో ముందుకు పోదాం అన్నారు. ఈ రాష్ట్రానికి మరల మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేయలి,కారు గుర్తు పై ఓటు వేసి నన్ను గెలిపించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మద్దెల రవి ,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, డాక్టర్ భూమాత కృష్ణమూర్తి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ,మహిళా పట్టణ అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి,మేదరమెట్ల శ్రీనివాస్ రావు, మేడూరి రామారావు ,కొత్తా వెంకటేశ్వరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాచర్ల ఆదినారాయణ, తాటిపూడి రెబ్బవరం సర్పంచులు బట్ట భద్రయ్య, సాధం



రామారావు,మిట్టపల్లి సత్యం బాబు, ,ఇరుపార్శపు భాస్కరరావు, కామినేని శ్రీనివాసరావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, అయోధ్య,గుజ్జర్లపూడి దేవ రాజు, కోసూరి రామకృష్ణ, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ ,గూగులోత్ శివ ,దోతేబోయన గోపి, ఆదురి ప్రేమ్ కుమార్, నల్లబోలు వెంకటరెడ్డి ,నూకల వాసు, వజినేపల్లి చక్రవర్తి ,యంద్రతి గోపాలరావు, బత్తుల లింగారావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,దాసరి శ్రీనివాస్ రావు, మాదినేని లక్ష్మణ్, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మెడం కృష్ణంరాజు మథర్, ఇలారపు వాసు, నారపోగు కిరణ్, విలా సాగరం నరేష్ ,విలా సాగరం సురేందర్, గోరంట్ల చందు, నందిగా మనోహర్ ,తడికమళ్ళ నాగేశ్వరరావు,వేలుపుల మురళి,వల్లెపు రాము,ముదిగొండ పుల్లయ్య,ఏలూరి నరసింహారావు,మంచికంటి అప్పారావు,పుర్ణకంటి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఅర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన మాదినేని రాము



**వైరా టౌన్, అక్టోబర్ 30(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాదినేని రాము సోమవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాదినేని రాము కూ కండవకప్పి పార్టీలోకి ఆహ్వానించారు ..దీనితో వైరాలో కాంగ్రెస్ పార్టీకి ఒక విధాల మాదినేని రాము బీఆర్ యస్ లో చేరడం షాక్ తలిగింది. మరి కొంతమంది మాది నేను రాము అనుచరులు పెద్ద ఎత్తున త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా మాది నేను రాము మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మదన్ లాల్



**వైరా రూరల్, అక్టోబర్ 30(మనం న్యూస్):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామ ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ లావణ్య దంపతుల కూతురు హిమాజా అన్న ప్రాసన కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మదన్ లాల్ పాల్గొని చిన్నారి హిమాజ ను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, సర్పంచ్ సాధం రామారావు ,డాక్టర్ భూమాత కృష్ణమూర్తి ,బీఆర్ యస్ జిల్లా పాములు వెంకటేశ్వర్లు, మిట్టపల్లి సత్యం బాబు,మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరావు, వైరా నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు చల్లా సతీష్,శెట్టిపల్లి శ్రీనివాస్ రావు,ముల దుర్గా నారపోగు కిరణ్,ఓంకార్,వీలసాగరం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో జోరుగా కారు ప్రచారం

**...ఊరూరా కారు జోరు**

**.. మండలంలో పర్యటిస్తున్న బీఆర్ఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు**

**వైరా, అక్టోబర్ 30(మనం న్యూస్):** వైరా మండలంలో కారు ప్రచారం జోరుగా కొనసాగుతుంది. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గెలుపే ధ్యేయంగా ప్రతి గ్రామంలో ప్రతి ఓడలో బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం ముమ్మరంగ కొనసాగుతుంది. వైరా మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరావు ప్రతిరోజు మండలంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి ప్రచారం కొనసాగిస్తున్నారు. స్టేజి పినపాక, సిరిపురం ,నారపనేనిపల్లి, విప్పలమడక ,లింగన్నపాలెం, దాచాపురం, గరికపాడు ,గోవిందాపురం, ఖానాపురం కొండకుడమ, పాలడుగు ,రెబ్బవరం, గొల్లేనపాడు, గొల్లపూడి, అషణగుర్తి, వల్లపురం, గ్రామాలలో జోరుగా ప్రచారాన్ని కారు పార్టీ [illegible] కొనసాగిస్తున్నారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాణా వెంకటేశ్వర్లు పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు చూపిస్తూ ప్రచారాన్ని కొనసాగించాలని కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, కేసిఆర్ కిట్, ఉచిత కరెంటు సరఫరా ఆసరా పింఛన్లు గృహలక్ష్మి



దళిత బంధు లతోపాటు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి పంపించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలవాలని తెలిపారు

## శ్రీ హరిహరాత్మ అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**సత్తుపల్లి అక్టోబర్ 30(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంపరిది లోని జె.వి.ఆర్ పార్క్ ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో అష్టమ (8వ) వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా శ్రీ మహా గణపతి హోమంలో సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపల్ చైర్మన్ మహేష్, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, పలువురు డిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి..

**సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నేతలు వి కోటేశ్వరరావు, సాదినేని వెంకటేశ్వరరావు**



**ఇల్లందు, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ వి కోటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు లు పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు పినపాక నియోజకవర్గాలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను ప్రకటిస్తూ వారిని తప్పనిసరిగా గెలిపించాలని కోరారు. గతంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ గుమ్మడి నరసయ్యను వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేలు చేసిన ఘనత ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరిదని తెలిపారు. అదే కోవలో రాబోయే ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణని, పినపాకల్లో ఈసం కృష్ణను పరిచయం చేశారు . ఎన్నికలలో విప్లవ సంస్థలైన రెండు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలు రాష్ట్రంలో ఐక్యంగా ఏడు స్థానాలకు పోటీ చేస్తున్నదని తమ అభ్యర్థులను గెలిపించమని వారు కోరారు. ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ ముత్తి సత్యం గుండాల ఎంపీపీ, కామ్రేడ్ బండారి ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ జే సీతారామయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, కృష్ణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏరియా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం

**సంక్షేమ పథకాల తో అభివృద్ధిని సాధిద్దాం**
**వారంటీ లేని గ్యారెంటీ కార్డులు మనకు వద్దు**
**ఇల్లందు బిఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ నాయక్**

**ఇల్లందు, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినిగా బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1,2,24 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగానే ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ...కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి చోటు ఇవ్వాలని ఓటర్లను కోరారు. ప్రస్తుత ఎన్నికల నిమిత్తం బారాస అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో ప్రవేశపెట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందని అభివృద్ధిని చూసి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి కార్యకర్తకు అండగా నిలిచారని తెలియజేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇల్లందు నియోజకవర్గంలో ఉన్నప్పుడు వేయబడిన ప్రధాన రహదారి సమస్యని ముఖ్యమంత్రి కేసీఆర్, రోడ్డు రవాణా శాఖ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, పురపాలక ఐటి శాఖ మంత్రి వర్యులు కేటీఆర్, దృష్టికి తీసుకువెళ్లి, నేడు మన తెలంగాణ రాష్ట్రంలో మన ఇల్లందు పట్టణంలోని ప్రధాన రహదారిని నిర్మించుకోవడం జరిగిందని అంతేకాకుండా ఎన్నో ఎళ్లుగా చిరకాల వాంఛగా ఉన్నా బస్ డిపో ని కూడా సాధించుకోవడం కూడా జరిగిందని, మీ మీ వార్డులలో కూడా నెలకొన్న ఎన్నో సమస్యలను కూడా మున్సిపల్ పాలకవర్గం ద్వారా నెరవేర్చుకోగలిగామని ప్రజలకు గుర్తు చేశారు. వారంటీ లేని గ్యారెంటీ కార్డులు మనకు అవసరం లేదని ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకు వెళుతూ ప్రతి ఇంటికి అండదండగా ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు ఉన్నారని మరోసారి తనకు ఎమ్మెల్యే గా తనకు అవకాశాన్ని అందించి ముఖ్యమంత్రి కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రిని గా చేసి ఇల్లందు మున్సిపాలిటీని అదే విధంగా ఇల్లందు నియోజకవర్గాన్ని కూడా మరింత అభివృద్ధి పరంగా ముందుకు నడిపించేలా ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు కదలాలని ప్రజలను కోరారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డు లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి 23వార్డు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మేకర్ శ్యాం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఇంటిట ప్రచార కార్యక్రమంలో హరిప్రియ నాయక్ తో పాటు మేకల శ్యామ్ వారి బృందం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గత అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటా ప్రచారం చేశారు టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎం.ఎల్.ఎ గా హరిప్రియ ని గెలిపించాలని, కోరారు, ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ ఇంచార్జ్ సుదీర్ తోతల, బి ఆర్ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి పరచూరు వెంకటేశ్వరరావు, , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లాల్ సింగ్ నాయక్, బి ఆర్ ఎస్ వార్డ్ కౌన్సిలర్స్ తోట లలిత శారద, చీమల సుజాత, గిన్నారపు రజిత, వాంకుడోత్ తార, ఎస్ వై డి ఆజాం భాయ్,బి బి ఆర్ ఎస్ పార్టీ 23వార్డు అధ్యక్షులు బత్తుల ప్రశాంత్, బి ఆర్ ఎస్ పార్టీ 23 వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఆజార్, వార్డు ముఖ్య నాయకులు తరుణ్, కుమారి మౌనిక, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ కన్వీనర్ అబ్దుల్ నబీ, మహిళా కమిటీ అధ్యక్షులు నెమలి ధనలక్ష్మి, గంధ్రాతి చంద్రావతి, నారాయణమ్మ, మదర్ బి, కుంట త్రివేణి, బి ఆర్ ఎస్ నాయకులు గిన్నారపు రవి, పాషా, తుంగపల్లి మహేష్, గరికపాటి సంజీవరావు, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.





## ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ చర్యలను ఆపాలి : న్యూ డెమోక్రసీ




**ఇల్లందు, అక్టోబర్ 30 (మనం న్యూస్):** పాలస్తీనా పై జత్యాహంకార ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ సైనిక దాడుల్ని అపాలని, తమ దేశ రక్షణ కోసం అలుపెరుగనిపోరాటం సాగిస్తున్న పాలస్తీనా ప్రజా పోరాటానికి సంఘీభావం ప్రకటిస్తూ ఇల్లందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో రెండుసిపిఐ(ఎం–ఎల్ )న్యూడెమోక్రసీపార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులువి.కోటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేనివెంకటేశ్వరావు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవులు మధు, న్యూడెవెూక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...భారత ప్రభుత్వం ఎలాంటి శసబిషలు లేకుండా పాలస్తీనా ప్రజా పోరాటానికి మద్దతుగా నివ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారి ఐలయ్య, గౌని ఐలయ్య, జె సీతారామయ్య, ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు, మోకాళ్ళ మురళీకృష్ణ, చింత ఉదయ్, నరసింహారావు, వై.ప్రకాష్, కోలా లక్ష్మినారాయణ, రాసుద్దీన్, మోకాళ్ళ కృష్ణ, ఈసం కృష్ణ, పొడుగు నరసింహారావు కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు,వూక్ల, రామ్ సింగ్, మోకాళ్ళ రమేష్, సువర్ణపాక నాగేశ్వరరావు, బొగ్గారపు సంగయ్య, రంగన్న, కల్తి సుభద్ర, ఎట్టి నరసింహారావు, చింత నరసింహారావు, మాలు, కృష్ణ, న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్,మండల, పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడ వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు..



**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో):** సహకరించిన మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు.రఘునాధపాలెం నుండి కోయచలక గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరైయెందుకు వెళ్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాహనాన్ని కోయాచలక క్రాస్ రోడ్ వద్ద ఎన్నికల అధికారులు తనిఖీలు చేపట్టారు. మంత్రితో పాటు వాహనంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, ఇతర ప్రజా ప్రతినిధులు ఉండగా ఎన్నికల అధికారులు చేపట్టిన తనిఖీలకు వీరు సంపూర్ణంగా సహకరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వారి వీధి నిర్వహణలో భాగంగా తనిఖీలు సర్వ సాధారణమే అని, తను ఎప్పుడైన సహకరిస్తానని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు.

## బి యస్ పి ని బలోపేతం చేయడమే నా లక్ష్యం
## బి యస్ పి నాయకులు లాయర్ మల్లన్న

**కల్లూరు, అక్టోబర్ 30 (మనం న్యూస్):**

బహుజన జనుల అభివృద్ధి లక్ష్యంగా ఆర్ యస్ పి రాష్ట్ర కన్వీనర్ ఆర్.ఎస్.పి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గం లో విజయ సంకల్ప మహా పాదయాత్ర ప్రారంభించినట్లు బి ఎస్ పి నాయకులు లాయర్ మల్లన్న వెల్లడించారు. సత్తుపల్లి నియోజకవర్గం లో తల్లాడ నుంచి ప్రారంభించిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా బి యస్ పి పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యమని ఆయన అన్నారు. డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బహుజన బరోసా లక్ష్యంతో పార్టీ అభివృద్ధి కోసం బి.ఎస్.పి మ్యానిఫెస్టో ప్రజలు తీసుకోవడం కోసం పాదయాత్ర ప్రారంభించానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి యస్ పి నేతలు ఐదు మండలాల బి యస్ పి నాయకులు పాల్గొన్నారు.

# కదిలిన బిఆర్ఎస్ ప్రచార రథాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన చర్ల మండల కమిటీ**

చర్ల, అక్టోబర్ 30(మనం న్యూస్ ): భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాలు నిర్వహించేందుకు ప్రచార రథాలు భద్రాచలం చేరుకున్నాయి. చర్ల మండలానికి కేటాయించిన ప్రచార వాహనాలు చర్లకు సోమవారం చేరుకున్నాయి. మండల అధ్యక్ష కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంకరాజు అట్టి వాహనాలను ఆయిల్ బంక్ ఏరియాలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోయం రాజారావు మాట్లాడుతూ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అధికార పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే తెల్లం వెంకట్రావు గెలుపునకు దోహదపడతాయని. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు,బీసీ బందు, ఆసరా పెన్షన్లు, పోడు భూములకు పట్టాలు తదితర పథకాలన్నీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చాయన్నది అక్షర సత్యమని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ తెల్లం వెంకట్రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఎంపీపీ కోదండరామయ్య, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ఇర్స వడ్ల రాము, దొడ్డి సూరిబాబు, తోటపల్లి మాధవరావు, కాపుల నాగరాజు, కాకి అనిల్, బోళ్ల వినోద్, ఆలం ఈశ్వర్,



రామగిరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన అచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఎర్రుపాలెం,అక్టోబర్ 30:(మనం న్యూస్):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన పత్తిపాటి అచ్చమ్మ 93 మృతి చెందారు. అచ్చమ్మ మృతి చెందిన వార్త తెలిసిన స్థానిక ఎంపీటీసీ,తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోమందుల సామేలు మృతదేహాన్ని సందర్శించినివాళులు అర్పించి మట్టి ఖర్చుల నిమిత్తం తన తండ్రి దోమందుల చిన్న ముత్తయ్య జ్ఞాపకార్థంగా 5000 రూపాయలు అందించారు. నున్న మోహన్ రావు, కన్నా జమలయ్య, బొడ్డపాటి ఇశ్రాయేలు, దోమందుల మోహనరావు, దొండపాటి వెంకటరత్నం, వేల్పుల యేసు పాదం, తిరుపతిరావు,సోమయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించి అంత్యక్రియలలో పాల్గొన్నారు.



# కెసిఆర్ సభకు లక్షలాది ప్రజలు తరలి రావాలి

## ఎమ్మెల్యే సండ్ర పిలుపు



**కల్లూరు టౌన్, అక్టోబర్ 30(మనం న్యూస్)ః** నవంబర్ 1వ, తారీఖున ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ పరిధి కల్లూరు క్రాస్ రోడ్ మారుతీ నగర్ లో సుమారుగా 50 యకారాల విస్తీర్ణంలో జరుగు సీఎం కేసీఆర్ పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి సండ్ర పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ,ఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ ఒకటవ తేదీన కల్లూరు క్రాస్ రోడ్ మారుతీ నగర్ లో జరిగే సభకు కేసీఆర్ హాజరవుతారని పెద్ద సంఖ్యలో బి ఆర్ ఎస్ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు,ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని సండ్ర కోరారు.కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రజల్లో విశ్వసనీయత పూర్తిగా కోల్పోయిందని కర్ణాటక నుండి రైతులు తెలంగాణకు వచ్చి కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు అని చెపుతున్నారని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలకు నిబద్ధత లేదని విమర్శలు చేశారు.మూడోసారి మళ్లీ కేసిఆర్ ను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని,ఇప్పటికే అన్ని సర్వేలు బిఆర్ఎస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు గెలిచే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.నవంబర్ 9వ తేదీన సత్తుపల్లి శాసనసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు సండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు సొసైటీ అధ్యక్షులు డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ , మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మాజీ యం పి టి సీ సభ్యులు బాలు కో అప్టేట్ సభ్యులు ఎండి ఇస్మాయిల్ ,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, ఏఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు , మేకల కృష్ణ ,నందిగం ప్రసాదు, కట్టా అర్లప్ప ,కాటేపల్లి రజనీకాంత్, యూనోష్ పాస్టర్ , కీసర వెంకటేశ్వర్రెడ్డి ,బైరెడ్డి నరసింహారెడ్డి, అజ్మీర జమలయ్య ,రాము నాయక్, కంభంపాటి పుల్లాచారి, పసుపులేటి శ్రీనివాసరావు , ఏనుగుల అంజి ,సిహెచ్ కిరణ్, బొప్పన రామారావు, వివిధ సంఘాల పాస్టర్లు , మూర్తల పిచ్చిరెడ్డి ,మంచాల కృష్ణ,మండల బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల హృదయాల్లో ఉండే నేత ఎమ్మెల్యే సండ్ర

...లింగాల గ్రామ సర్పంచ్ అరుణ నాగప్రసాద్
...కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృద్ధి అధోగతే
...సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు
...కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి
...మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ



**కల్లూరు, అక్టోబర్ 30( మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ నాయకుడికి సాధ్యం కానీ హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుని వరుస విజయాలతో తనదైన శైలిలో ప్రజల మన్ననలను పొందిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గెలుపును ఆపడం ఎవరి తరం కాదని మరల ఆయన గెలుపు తధ్యమేనని లింగాల గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణనాగ ప్రసాద్ అన్నారు. సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో లోని ప్రధానమైన అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా కల్పిస్తున్నారని, ప్రతి మహిళ కష్టసుఖాల్లో పాలు పంచుకునేందుకు 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని, కెసిఆర్ ఆరోగ్య రక్ష ద్వారా ఆరోగ్యశ్రీని 15 లక్షలు పెంచడం జరిగిందని, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అర్హులైన పేద మహిళలకు 3000 రూపాయలు జీవన భృతి కల్పిస్తున్నారని, ఆసరా పింఛన్లు 5016 రూ. లు, దివ్యాంగులకు 6016 రూ. లు రూపాయలు వంటి అద్భుతమైన రూపకల్పనతో కేసిఆర్ మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ కష్టం వచ్చిందంటే నేనున్నానంటు సత్తుపల్లి నియోజకవర్గం మొత్తం కలియ తిరుగుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న సండ్ర ఔన్నత్యం మరువలేనిది. నియోజకవర్గంలో ఇవాళ ఆయన సేవలు పొందిన ప్రజలే ఆయనకు సైనికులా పనిచేస్తున్నారని అన్నారు. సండ్ర సైన్యాన్ని ఎదుర్కోవాలంటే అంత ఆషామాషీ కాదని అన్నారు.సండ్రను 4వ సారి గెలిపించేదాకా విశ్రమించేది లేదని అన్నారు. ప్రజల కష్టం తెలిసిన నాయకుని కోల్పోతే మనమే నష్టపోతామని ప్రతి ఒక్కరూ ఆయన గెలుపు కోసం పనిచేయవల్సిన ఆవశ్యకత ఉందని గ్రామస్తులకు తెలియజేశారు.అభివృద్ధి చెందిన మన గ్రామం మరింత అభివృద్ధి చెందాలన్నా సండ్ర గెలుపు అవసరమని తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్, జై కేటీఆర్, జై సండ్ర అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు, మాజీ ఎంపిటిసి వేము కృష్ణ, నాయకులు బీరవల్లి సుదర్శనం, మట్టూరి శ్రీనివాసరావు, సేవ శ్రీను, మట్టూరి స్టాలిన్ మద్దినేని సత్యనారాయణ, వేపూరి సాంబయ్య, చెరుకూరి మోహన్ రావు, అల్లు సుదర్శనం, మేకల రంగయ్య, బుర్రి సంజీవరావు, గ్రామస్తులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అంబేద్కర్ నగర్ లో కాంగ్రెస్ నుంచి 150 కుటుంబాలు బిఆర్ఎస్ చేరిక

**కల్లూరు, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న అంబేద్కర్ నగర్ కు చెందిన 150 కుటుంబాలు ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో బిఆర్ఎస్ కండువాలు కప్పుకొని ఆ పార్టీలో చేరారు. రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ యూత్ నాయకులు రాచపోలు రాజశేఖర్, మేక భద్రాచలం, ధర్నాసి కరుణాకర్రావు, ఉబ్బన రాజు నల్లపు రాజు లు అంబేద్కర్ నగర్లో గల అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సభలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర. వెంకట వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాకుండా ప్రతి కుటుంబంలో ఒక సభ్యునిగా నేనున్నానని గడచిన ఎన్నికలలో ఆదరించిన విధంగా మళ్లీ నన్ను ఆదరించి గెలిపించాలని వారిని కోరారు. 15 సంవత్సరాలగా మీలో ఒకడినై అందరి కష్టాలలో సుఖాలలో పాలుపంచుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి దాదాపు 150 కుటుంబాలు ఆయన సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే సండ్రను, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘును, అంబేద్కర్ నగర్ యూత్ ప్రోత్సాహకులు ధర్నాసి బాలరాజును నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు.



అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి పూలవూలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ నాయకులు నారుమళ్ళ సీతారాములు, కనపర్తి చిన్న తల్లి, ఉబ్బన ప్రభాకర్ రావు, మేక సందీప్, ఉబ్బన రఘు, ధర్నా సతీష్ కుమార్, కోట సునీల్ ధర్నాసిరాజు ర్ల వెంకటేశ్వర్లు, మేకల కృష్ణ, శిరసాని రామ్మోహన్రావు, కోట శివయ్య, మహిళా నాయకురాలు, కోట పుల్లమ్మ, ఉబ్బన కోటయ్య, కోట వెంకటేశ్వర్లు, బర్రె బాలరాజు, ఉబ్బన చిన్న పుల్లమ్మ, బర్రె చైతన్య, మేకల రాజు, ఉబ్బన ప్రభాకర్ ,వేము ప్రభాకర్, మేకల గౌతమ్, కొత్తపల్లి నాగబాబు, కొత్తపల్లి ప్రభాకర్, ఉబ్బన చిన్నప్ప కొత్తపల్లి రామ్ కిరణ్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 30(మనం న్యూస్)ః** ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఏ దశలోనూ ఎట్టి తప్పిదాలకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. శిక్షణకు హాజరయిన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 300 మంది పోలింగ్ అధికారులకుగాను 295 మంది సోమవారం నాటి శిక్షణకు హాజరయినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. పోలింగ్ కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటి అనే దానిపై స్పష్టమైన అవగాహన కల్గివుండాలన్నారు. ఓటరు జాబితాలో అబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్ల మార్క్ జాబితా పై జాగ్రత్త వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి రెండో శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, విధులు అప్రమత్తంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, వైరా తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఇఓ కె. వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

### రాజకీయ పార్టీలకు జిల్లా ఎన్నికల అధికారి సూచన




**ఖమ్మం, అక్టోబర్ 30(మనం బ్యూరో)ః** ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నేపథ్యంలో చేసే ప్రతి ఖర్చుకు సంబంధించి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ నమోదు అయిన నాటినుండి నవంబర్ 30 వ తేదీ పోలింగ్ జరిగే వరకు రాజకీయ పార్టీలు ఖర్చుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థుల ఏజెంట్లు కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. వ్యయ పరిశీలకుల కమిటీ వద్ద ఉన్న ఖర్చుల వివరాలు, అభ్యర్థుల వద్ద ఉన్న ఖర్చుల వివరాలలో తేడాలు ఉండకూడదని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు రిజిస్టర్ లను 3 సార్లు తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు. నవంబర్ 3 నుండి నవంబర్ 10 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన అన్నారు. నవంబర్ 13న నామినేషన్ల స్క్రూటిని ఉంటుందని, నవంబర్ 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని ఆయన అన్నారు. నామినేషన్ల ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసునూరి శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సాంబశివరావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

## ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు
# పటిష్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 30(మనం ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను సజావుగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఉన్నతాధికారులకు నివేదించారు. సోమవారం ఐ.డి.ఓ.సి.లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ,సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక, ఎస్పీ సంగ్రామ్ సింగ్,అదనపు కలెక్టర్ డేవిడ్, రిటర్నింగ్ అధికారులతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి శశాంక వివరిస్తూఎన్నికల సిబ్బందికి విదులు కేటాయించడం జరిగిందని, సప్లిమెంటరీ ఓటర్ల నివేదిక కొరకు ఆరు ఏడు ఎనిమిది ఫారాల పరిశీలన సకాలంలో పూర్తి చేస్తావని తెలిపారు.అఖిలపక్ష పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తామని సువిధ అనుమతులను త్వరితగతిన ఇస్తున్నామన్నారు .అనుమతులు ఆన్లైన్ ద్వారా పొందేందుకు పార్టీ ప్రతినిధులను ప్రోత్సహిస్తున్నామన్నారు.పోస్టల్ బ్యాలెట్ ల పంపిణీకై అధికారులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఎపిక్ కార్డులను ఓటర్లకు సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ...నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలని అన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం యంత్రాల రెండవ ర్యాండమైజేషన్ చేపట్టాలని , అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవిఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈవీఎం యంత్రాలు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ప్రత్యేక వసతులు కల్పించాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు, అత్యవసర సేవల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని, సి విజిల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని అన్నారు. మీడియా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు , అభ్యర్థులకు అవసరమయ్యే వివిధ రకాల అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలని అన్నారు.ఎన్నికల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ ప్రతి రోజు వచ్చే అప్పీల్ పై చర్చించి నిర్ణయం తీసుకోవాలని, నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో సమావేశంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి జిల్లా జట్టు కెప్టెన్ గా ఉప్పరి సిద్దార్థ్



**గార్ల, అక్టోబర్ 30(మనం న్యూస్):** ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 సీనియర్ విభాగ బాస్కెట్ బాల్ జట్టుకు గార్ల మండలం జీవంచిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సిద్దార్థ్ ఎంపికై జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించనున్నట్లు గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ సూత్రపు జయశంకర్ సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో సబ్ జూనియర్స్ అండర్ 13 విభాగంలో గార్ల విశ్వశాంతి విద్యాలయానికి చెందిన తాళ్లూరి నూతన్ సాయి,గార్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సిరిపంగి అఖిల్ లు రాష్ట్రస్థాయికి ఎంపికై హైదరాబాదు నందు 04.10.2023 న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొననున్నారు.రాష్ట్ర స్థాయికి సెలక్టు అయిన ఉప్పరి సిద్దార్థ తాళ్ళూరి సాయి నూతన సిరిపంగి అఖిల్లను గార్ల బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ రామన్న గార్ల ఎస్తు బానోత్ వెంకన్న గారు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ గార్ల మండల బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చలమల నటేష్ సెక్రెటరీ వైస్ ప్రెసిడెంట్ తోడేటి రాము కత్తుల ప్రశాంత్ జాయింట్ సెక్రెటరీ ఉప్పరి శ్రీనివాస్ బూర్ల శేఖర్ రెడ్డి మల్ల ఉమేష్ ట్రెజరీ ఆశిష్ జైన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పవన్ సుమంత్ గద్దెపాటి నరసింహారావు మహేష్ ఏసమల్ల రాజశేఖర్ ఇజాజ్ అభినందించారు.రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపికై మండలానికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలను అన్నారు.




# గుడుంబా అమ్మితే కఠిన చర్యలు

**గార్ల, అక్టోబర్ 30(మనం న్యూస్):** మండలంలో ప్రభుత్వ నిషేదిత గుడుంబాను ఎవరన్న అమ్మిన తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గార్ల బయ్యారం సిఐ కె. బాబారావు ఎస్ఐ బానోత్ వెంకన్న హెచ్చరించారు.సోమవారం గార్ల మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో నిషేదిత గుడుంబా తయారు చేస్తున్న కొంత మంది ఇండ్లపై పోలీసులు దాడి చేసి సుమారు 500 లీటర్ల బెల్లం పానకాన్ని 15 లీటర్ల గుడుంబాను పట్టుకొని ధ్వంసం చేశారు. వచ్చే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ దాడులలో సిఐ బాబారావు ఎస్ఐ వెంకన్నలతోపాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, రామస్వామి, లక్ష్మణ్ హోమ్ గార్డు భద్రు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుపై పార్టీలు స్పష్టతనివ్వాలి
## సిఐటియు రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నేతల డిమాండ్



**మహబూబాబాద్, అక్టోబర్ 30 (మనం న్యూస్):** జిల్లాలో ఉక్కు, బైరటిస్, సున్నం పరిశ్రమల ఏర్పాటు గురించి రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో స్పష్టతనివ్వాలని కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికలు- కార్మికుల మ్యానిఫెస్టో అంశంపై సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి డిమాండ్లతో పాటు జిల్లా పరిధిలోని అనేక అంశాల మీద చర్చించి వర్కర్స్ మేనిఫెస్టో రూపొందించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, రేషపల్లి నవీన్, హెచ్.లింగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఒక్క పరిశ్రమ కూడా లేని జిల్లా మహబూబాబాద్ జిల్లానే అని అన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, గార్లలో బైరటిస్ పరిశ్రమ, గంగారంలో సున్నం పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా అనేక ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. జిల్లాకు కార్మిక శాఖ అధికారిని నియమించాలని, కేసముద్రంలో ఏఎల్ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, క్వారీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, మిర్చి తొడిమెలు తీసే వారిని కార్మికులకు గుర్తించాలని, హమాలి ట్రాన్స్పోర్ట్, స్ట్రీట్ వెండర్స్, మిర్చి తొడిమెలు తీసేటువంటి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, ఐకెపి వివోఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర జనాభాలో 30 శాతానికి పైగా ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతో రూపొందించిన వర్కర్స్ మ్యానిఫెస్టోను పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థులకు, రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులకు అందజేస్తామని వెల్లడించారు. ఈ రౌండ్ సమావేశంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు సంఘాల జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీను, వాసం దుర్గారావు, నర్రా శ్రావణ్, దేవేందర్, బాబు, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

# వీడియో గ్రాఫర్లు విధులను పక్కాగా నిర్వహించాలి: నర్మద



**మహబూబాబాద్, అక్టోబర్ 30(మనం ప్రతినిధి):** స్టాటిస్టిక్ సర్వేలెన్సు టీం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు కేటాయించిన వీడియో గ్రాఫర్లు విధులను పక్కాగా నిర్వహించాలని జిల్లా జడ్పీ డిప్యూటీ సీఈఓ ఎంసీసీ అధికారిని నర్మద ఆదేశించారు. సోమవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో స్టాటిస్టిక్ సర్వేలెన్సు టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు కేటాయించిన వీడియో గ్రాఫర్లకు నిర్వహించాల్సిన విధుల పై సిబ్బందికి జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి తో కలిసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో వివిధ పార్టీ ప్రతినిధులు ప్రచారాల కార్యక్రమాన్ని వీడియోగ్రఫీ చేసేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలన్నారు. చెక్ పోస్ట్ లు సమావేశాలు ర్యాలీలు తదితర కార్యక్రమాల నిర్వహణను పూర్తిస్థాయిలో చిత్రీకరించాలన్నారు. చిత్రీకరించిన వీడియోను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో భద్రపరచాలన్నారు .ఈ సందర్భంగా 13 వీడియో హ్యాండీ కం కెమెరాలను సిబ్బందికి అందజేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

## చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సన్ డాక్టర్ నాగమణి



**మహబూబాబాద్, అక్టోబర్ :30 (మనం న్యూస్):** బాల్యవివాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగమణి అన్నారు సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని దైవ కృప ఆశ్రమంలో ఎస్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి పూజారులు మరియు కాజీలకు బాల్యవివాహాల నిర్మూలన అంశంపై పట్టణంలో దైవ కృప ఆశ్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ నాగవాణి విశిష్ట అతిథిగా డెబోర సిడిపిఓ మహబూబ్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం నేరం మరియు వాటిని ప్రోత్సహించే వారు కూడా నేరస్తులుగా పరిగణించబడతారని బాల్య వివాహాలు చేయడం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కుటుంబ సమస్యలు మరియు పిల్లల విద్య వారి మానసిక స్థితిపై చూపు ప్రభావాల గురించి వివరించారు అదేవిధంగా జిల్లాలో పనిచేస్తున్న పూజారులు ముస్లిం మత పెద్దలు కాజీలు వివాహాలు నిశ్చయించే సమయంలో తప్పనిసరిగా వారి వయస్సును నిర్ధారించే సర్టిఫికెట్లు పరిశీలించిన పిదప మాత్రమే ముహూర్తాలు ఖరారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పురోహితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కారంపూడి కృష్ణమూర్తి సిద్ధాంతి జిల్లా అధ్యక్షులు జలేంద్రచార్యులు ముస్లిం మత పెద్దలు ఎండి అలంబీర్ ఎండి నయీముద్దీన్ అక్రమ్ భీష్మాచారి మొదలగు మత పెద్దలు పాల్గొని ప్రసంగిస్తూ వారి వారి ప్రాంతాలలో వివాహ ముహూర్తాలు నిశ్చయించే సమయంలో తప్పనిసరిగా వయస్సు నిర్ధారణ కు సంబంధించిన పత్రాలు పరిశీలించిన తర్వాతే వివాహాలు జరిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన సుమారు 80 మంది మహిళలు పాల్గొన్నారు తదుపరి ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ మరియు మగ్గం వరక్స్ కు సంబంధించిన శిక్షణ పూర్తి చేసుకున్న 25 మందికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది మరియు ఐదవ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమాన్ని ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మహిళా సాధికారిక సాధనలో భాగంగా ఆర్థికంగా ఎదగాలని తద్వారా వారు వారి పిల్లలను మంచి భవిష్యత్తు గల వారిగా తీర్చిదిద్దడంలో సఫలీకృతులు అవుతారని సూచించడం జరిగింది ఈ విధంగా మహిళలు పిల్లల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ని సంస్థ కోఆర్డినేటర్ కరుణ ను అభినందించడం జరిగిందిఈ కార్యక్రమంలో దైవ కృప వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ లోకేష్ సంస్థ ప్రతినిధులు అజయ్ కుమార్ ప్రభాకర్ మండలం కోఆర్డినేటర్లు సమరం నాగమణి శిరీష శిక్షణ సంస్థ ట్రైనర్ విజయ్ కుమారి, మత పెద్దలు 80 మంది మహిళలు పాల్గొన్నారు

# ఎర్రబెల్లి గెలుపునకు కృషి చేయాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య



**పెద్దవంగర, అక్టోబర్ 30, (మనం న్యూస్):** కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని, దయన్నను గెలిపిస్తాయని మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ కార్యక్రమంలో కారు గుర్తుకు ఓటేసి మంత్రి దయన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని, దయన్న గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇన్చార్జి ఎర్రబెల్లి గోపాలరావు, సోమేశ్వరరావు, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, యాదగిరిరావు, పాకనాటి సోమారెడ్డి, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, రాజు,సమ్మయ్య, సునీల్ రెడ్డి, కమలాకర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**పెద్దమందర, అక్టోబర్ 30, (మనం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పాలకుర్తి నియోజకవర్గంలో యశస్విని రెడ్డిని గెలిపించాలనే ఉద్దేశంతో కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మండలంలోని టీక్యా తండా నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ధారావత్ చంద్రు, శంకర్, రమేష్, అచ్చమ్మ, నెహ్రూ, రాజేందర్ లు చేరారు. ఈ సందర్భంగా ముద్దసాని సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే హనుమాన్లు యశశ్విని రెడ్డిని గెలిపిస్తాయని అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోలేని వయోవృద్ధులకు ఇంటి వద్దే అవకాశం...: అదనపు కలెక్టర్ డేవిడ్



**మహబూబాబాద్, అక్టోబర్ 30(మనం ప్రతినిధి):** ఓటు హక్కు వినియోగించుకోలేని వయో వృద్ధులకు ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 80 సంవత్సరములు దాటి పోలింగ్ కేంద్రాలకు రాలేక, ఓటు హక్కు వినియోగించుకోలేక పోతున్న వయవృద్ధులకు దివ్యాంగులకు ఓటుహక్కు వినియోగించుకోనడంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని డోనకల్ నియోజకవర్గం లో ఏడు మండలాలు మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఉన్న 12667దివ్యాంగులకు గాను 10385 ఫారము12డి అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా 80 సంవత్సరములు దాటిన వృద్ధ ఓటర్లు 6304 మంది ఉండగా 4 175 మందికి 12 డి ఫారం లు అందజేసినట్లు తెలియజేశారు.గతంలో వృద్ధులు దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆటో లలో పోలింగ్ కేంద్రాలకు తరలించే వారిని వీల్ చైర్ లలో తీసుకెళ్లి ఓటు వేయించడం జరిగేదని ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేయలేని వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఓటు అత్యంత విలువైనదని ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తుంచుకొని తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఎలక్షన్ కమిషన్ ప్రధాన ఉద్దేశం అని అందుకొరకే ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ అధికారిని వరలక్ష్మి పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ జిల్లా వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రుద్రారపు ముత్తయ్య సెక్రటరీ జనరల్ సెక్రటరీ ఉల్లి విశ్వనాథ చారి గౌరవాధ్యక్షులు భువనగిరి రవీంద్ర గుప్తా రాష్ట్ర ఉపాఅధ్యక్షులు వంగపల్లి రాజలింగం కోట రాంరెడ్డి రాష్ట్ర ఈసీ మెంబర్ కాటి ఉపేందర్ వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు..

# ఆరు నూరైనా పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం : యశస్విని రెడ్డి



**తొర్రూరు, అక్టోబర్ 30 (మనం న్యూస్):** ఆరు నూరైనా ఓడేది కారు అని ... పాలకుర్తిలో కాంగ్రెస్ గెలుపు ఖరారు అని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి పార్టీ టికెట్ పొంది తొలిసారి తొర్రూరు కు వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి తో కలిసి తొర్రూరు కు వచ్చిన యశస్విని రెడ్డికి బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు ఒగ్గుడోలు మోతలతో ఘన స్వాగతం పలికారు.తొర్రూరు శివారు పాల కేంద్రం నుంచి వరంగల్- ఖమ్మం జాతీయ రహదారిపై భారీ వాహన ర్యాలీ నిర్వహించారు.డీజే మోతలు, టపాసుల శబ్దాలతో తొర్రూరు దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని, 30 సంవత్సరాల క్రితం నుండి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని, దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడన్నారు.ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్న ఎర్రబెల్లిని ఈ ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో యశస్వినికి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆడబిడ్డను పాలకుర్తి నియోజకవర్గానికి అంకితం చేశానని... ఆ బిడ్డను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి మాట్లాడుతూ...రాజకీయాల్లో తొలి అడుగు వేశానని, ఘన చరిత్ర కలిగిన పాలకుర్తి నుంచి పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు తన మార్క్ చూపిస్తానని తెలిపారు. మంత్రి దయాకర్ రావును ఓడించడమే తన లక్ష్యమన్నారు. సేవ చేసే ఝాన్సీ రెడ్డి కుటుంబం నుండి వచ్చానని.. వెనకడుగు వేయబోనని తెలిపారు. కుట్రలు చేసి ఝాన్సీ రెడ్డిని ఇబ్బందులు పెట్టారని, దానికి ఎర్రబెల్లి మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, మహిళా నాయకురాలు ఉష , స్రవంతి, మాలోతు సునిత, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ జవాన్ మృతి

## -మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**దంతాలపల్లి, అక్టోబర్ 30(మనంన్యూస్):** మండలంలోని రామవరం గ్రామంలో మృతుని కుటుంబాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ సోమవారం పరామర్శించారు. బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మార్త శ్రీనివాస్ తండ్రి మార్త శంకరయ్య (84) రిటైర్డ్ ఆర్మీ జవాన్ అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందగా శంకరయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శంకరయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న ఆర్మీ ప్రతినిధులు విఠల్,బాబు, సత్యానారాయణ పాల్గొని పాడేమోసి నివాళలర్పించారు. అంత్యక్రియల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, దంతాలపల్లి మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఓలాద్రి మల్లారెడ్డి,నూకల గౌతమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు,నాయకులు నాగిరెడ్డి వెంకట్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు కిషోర్, రామవరం గ్రామ సర్పంచ్ ఆమడ గాని సారంగపాణి, కొండ సైదులు ,భరత్ కుమార్ ,బోడకుంట నారాయణ దైథా సుధాకర్, దైద పూర్ణచందర్, పగిడిపల్లి మధు ,బోల్లసైదులు ఐలయ్య,గ్రామస్థులు పాల్గొన్నారు.